ong-5_ong-5.qxd 3/11/2026 11:17 PM Page 1



## దేశీయ వస్తు తయారీ రంగంలో ఆధునిక కేంద్రాల ఏర్పాటుపై మాగుంట ప్రశ్న

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



దేశం, ఆంధ్రప్రదేశ్‌లో దేశీయ ఉత్పాదక వస్తు రంగంలో అభివృద్ధి-పోటీతత్వం పెంపుదల పథకం కింద పని చేయుచున్న - ప్రతిపాదించిన-మంజూరైన అధునాతన- సాధారణ ఇంజనీరింగ్ సౌకర్య కేంద్రాలు, పర్యవేక్షణ సామర్థ్యం, ప్రనాళికలు, నిధుల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయక మంత్రి, భూపతిరాజు శ్రీనివాస వర్మ సమాధానమిస్తూ.. దేశీయ ఉత్పాదక వస్తు రంగంలో అభివృద్ధి, పోటీతత్వం పెంపుదల పథకం కింద ప్రాజెక్టు అమలు చేసే సంస్థలు దేశంలోని ఏదేని పరిశ్రమ భాగస్వామ్యంతో కలిసి ప్రతిపాదనలు సమర్పిస్తారని తెలిపారు. ఈ పథకం క్రింద దేశంలో అధునాతన ఇంజనీరింగ్ సౌకర్య ప్రధాన కేంద్రాలు 7 సెంటర్లు రూర్కీ, ఢిల్లీ, బెంగుళూరు, పూణే, వారణాసి, కోయంబత్తూరు, చెన్నై పట్టణాలలో ఉన్నాయని తెలిపారు. సాధారణ ఇంజనీరింగ్ సౌకర్య కేంద్రాలు, పరీక్ష- దృవీకరణ కేంద్రాలు, వేగవంత పరికరాల కేంద్రాలు దేశం మొత్తంలో 18 ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నంలో ఒక కేంద్రం ఉందని తెలిపారు. ఈ పథకం కింద 2021-22 లో రూ.29.00 కోట్లు కేటాయించగా, రూ.28.93 కోట్లు ఖర్చయిందని, 2022-23 లో రూ.199.60 కోట్లు కేటాయించగా రూ.199.24 ఖర్చయిందని, 2023-24 లో రూ.87.20 కోట్లు కేటాయించగా, రూ.83.34 ఖర్చయిందని, 2024-25 లో రూ.184.00 కోట్లు కేటాయించగా రూ.171.63 కోట్లు ఖర్చయిందని, 2025-26 లో(3-3-2026) రూ.120 కోట్లు కేటాయించగా రూ.107.67 కోట్లు ఖర్చయిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## కరేడు కేజీబీవీ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఉలవపాడు, మార్చి 11, ప్రభాతవార్త**



మండలంలోని కరేడు కస్తూరిబా బాలికల పాఠశాల మరియు జూనియర్ కాలేజ్ లో 202627 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కిలారి సింధు ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి 40, 7వ తరగతి 2, ఇంటర్ ప్రథమ సంవత్సరం 40, ద్వితీయ సంవత్సరం 3 సీట్లు ఖాళీలు ఉన్నాయన్నారు.పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో ఉచిత విద్య, హాస్టల్ వసతి, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, పౌష్టికాహారం, డిజిటల్ మరియు కంప్యూటర్ ఎడ్యుకేషన్, హెల్త్ చెకప్, మెడికల్ కేర్, లైఫ్ స్కిల్ ఎడ్యుకేషన్, కెరియర్ గైడెన్స్ మరియు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పూర్తి రక్షణాత్మకమైన పరిసరాలు అనుభవజ్ఞులైన మహిళా ఉపాధ్యాయ సిబ్బందితో విద్యాబోధన జరుగునని, ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే వారు ఆన్ లైన్ లో గాని లేదా పాఠశాల ప్రిన్సిపాల్ ను నేరుగా కలిసి ఏప్రిల్1వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఏర్పాటు

**ఒంగోలు, ప్రభాతవార్త**



అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా కమిటీని రాష్ట్ర అధ్యక్షులు కోనపరెడ్డి శివ శంకర్‌రావు ఏర్పాటు చేశారు. ప్రకాశం జిల్లా ప్రెసిడెంట్:బంక మనోజ్ వైస్ ప్రెసిడెంట్:గౌరవరపు నాంచారు వైస్ ప్రెసిడెంట్:షేక్ శాలు భాష వైస్ ప్రెసిడెంట్:షేక్ రహీం జనరల్ సెక్రెటరీ: కోసూరి గౌతమ్ జనరల్ సెక్రెటరీ:పఠాన్ జావిద్ ఖాన్ జనరల్ సెక్రెటరీ:మద్ది బోయిన తరుణ్ జనరల్ సెక్రెటరీ: చింతలపూడి సురేష్ జనరల్ సెక్రెటరీ: స్వర్ణ అశోక్ సెక్రెటరీ: ఇండ్ల కిరణ్ కుమార్ సెక్రెటరీ: కె. వి చెన్నకేశవులు సెక్రెటరీ: ఎండ్లూరి బన్నీ జాయింట్ సెక్రెటరీ: సుజయ్ కార్తీక్ జాయింట్ సెక్రెటరీ: కె. సాయి చాంద్ ఏప ఫ్యామిలీగా నియమించడం జరిగింది.

## అన్ని గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

**- మండల అభివృద్ధి అధికారిని కె.స్వరూపారాణి**

**జె. పంగులూరు మార్చి 11 ప్రభాతవార్త**



రానున్నవేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జె.పంగలూరు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీలలో వెంటనే చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూపరాణి అన్ని పంచాయితీల అభివృద్ధి అధికారులకు బుధవారం ఆదేశించించారు. మండలంలోని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారిని కె. స్వరూప రాణి మాట్లాడుతూ అన్ని గ్రామాల ప్రజలు ఎండలో గొడుగు లేకుండా తిరగరాదని, బాలింతలు చిన్న పిల్లలు, వృద్ధులు ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయట తిరగరాదని, శరీరాన్ని డిహైడ్రేట్ చేసే టీ, కాఫీ, కార్బోనేటెడ్ శీతల పానీయాలు మానుకోవాలని, మహిళలు ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో వంటలు చేయకుండా ఉండాలని, వంటగది తలుపులు మరియు కిటికీలను తీసి ఉంచి తగినంత గాలి వచ్చే విధంగా చూసుకోవాలన్నారు. వడదెబ్బకు గురైన వారిని వేడి నీటిలో ముంచిన గుడ్డతో తుడువరాదని, సాధారణ స్థితికి రాకపోతే వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేర్చాలని ప్రజలకు తెలియపరిచారు. పై తెలిపిన విధంగా ప్రజలకు కరపత్రాముల ద్వారా, మైక్ ద్వార ప్రచారంచేస్తూ అవగాహన కల్పించాలని అన్ని గ్రామాల పంచాయతీ అభివృద్ధి అధికారులకు ఆదేశించారు.

## బాలికలకు హెచ్.పి.వి టీకాలు ప్రారంభం

**- మండల పరిషత్ అధికారిని కె.స్వరూప రాణి**

**జె. పంగులూరు మార్చి 11 ప్రభాతవార్త**




భవిష్యత్తులో మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కేసులను తగ్గించడం, బాలికల ఆరోగ్య భద్రతను మెరుగుపరచడం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కె.స్వరూపరని అన్నారు. జె. పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్. పి. వి. టీకాల కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కె.స్వరూపారాణి, డాక్టర్ కె. శివసేనయ్య సంయుక్తంగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. శివసేనయ్య మాట్లాడుతూ గర్భాశయ గర్భద్వార క్యాన్సర్ నివారణ లక్ష్యంగా హెచ్ .పి.వి.టీకాలు 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు ఉచితంగా నిర్వహించబడుతుందన్నారు. మండలంలో మొత్తం 288 మంది అర్హత గల బాలికలను గుర్తించామన్నారు. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో గుర్తించిన బాలికలకు హెచ్.పి.వి టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ బాల రాజేశ్వరి, మండల తాసిల్దార్ పి. సింగారావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావు రమేష్ బాబు, పంగులూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు బత్తుల వీరనారాయణ, సి.హెచ్.ఓ. జి.భారతి, హెచ్.వి. సి.హెచ్ భానుమతి, హెచ్.ఎస్. ఎం. వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్స్ వీరరాఘవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు నగరంలోని 10వ డివిజన్ మసీద్ నందు 16.5 లక్షల నిర్మించిన సీసీ ఫ్లాట్ ఫామ్ మరియు అంతర్గత సీసీ రోడ్ల ప్రారంభోత్సవం మరియు స్థానిక మైనారిటీ నాయకులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొన్నారు.



ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## రెండు లారీలు ఢీ కొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి

**ఉలవపాడు మార్చి 11 ప్రభాతవార్త**





చాగొల్లు వద్ద జాతీయ రహదారిపై బుధవారం ఉదయం 4.30 గంటల సమయంలో నెల్లూరు వైపు వెళుతున్న తమిళనాడు లారీని రాజస్థాన్ కి చెందిన కంటైనర్ వాహనం ఓవర్టేక్ చేయబోయి ఢీ కొట్టిన ఘటనలో కంటైనర్ లారీలో డ్రైవర్ పక్కన కూర్చున్న బాన్సిలాల్ (22 )తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ సందీప్ మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి గాయపడిన ముగ్గురు వ్యక్తులను హైవే అంబులెన్స్ లో కావాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలైన బన్సీలాల్ ను మెరుగైన నవైద్యం కోసం నెల్లూరు తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు. మృతదేహాన్ని కావలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### సమగ్ర భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ

# పీడీఆర్‌కు ఆమోదం

- అజెండాలోని 41 అంశాలకు 40 అంశాలు ఆమోదం
- పలు అంశాలపై మాట్లాడిన కార్పొరేటర్లు
- 38వ డివిజన్‌లో పార్కు పేరు ప్రతిపాదన వాయిదా
- జనసేన పార్టీ కార్పొరేటర్లు వాకౌట్
- అన్ని పనులను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని చెప్పిన ఎమ్మెల్యే దామచర్ల







**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలు నగరంలో సమగ్ర భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థకు డిటైల్ ప్రాజెక్టు నివేదిక(పీడీఆర్) కు ఏకగ్రీవంగా ఆమోదించారు. స్థానిక నగర పాలక సంస్థ కౌన్సిల్ అత్యవసర సమావేశం బుధవారం డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఒంగోలు నగర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను సభలో ఆమోదించారు. పీడీఆర్ రిపోర్టును ఎంఎస్ఎస్ఈజీహెచ్ అసోసియేట్స్‌కు అప్పగిస్తూ సమావేశంలో ఆమోదించారు. అజెంబాలో మొత్తం 41 అంశాలు ఉండగా అందులో ఒక్క అంశాన్ని వాయిదా వేయగా మిగిలిన 40 అంశాలను సభలో ఆమోదించారు. సభలో కొన్ని అంశాలపై కొంత మేర చర్చ జరగ్గా మిగిలిన అంశాలపై సభ్యులు ఆమోదం తెలిపారు. ప్రధానంగా అజెండాలోని 38 అంశాన్ని తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు వాయిదా వేయాలని సభలో కోరారు. 38వ డివిజన్‌లోని మున్సిపల్ పార్కుకు ప్రజల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకుని శ్రీ కృష్ణదేవరాయ పార్కు పేరును ప్రతిపాదించారు. అయితే దీనిపై టీడీపీ కార్పొరేటర్లు రవితో పాటు పలువురు సభ్యులు ఆ ప్రాంత ప్రజల అభిప్రాయసేకరణ తీసుకున్న తర్వాత పెట్టాలని, అప్పటి వరకు ఆ అంశాన్ని వాయిదా వేయాలని సూచించారు. దీనిపై జనసేన పార్టీ కార్పొరేటర్ మునగా రమేష్ అభ్యంతరం వ్యక్తం చేశారు. నగరంలో అనేక పార్కులకు ఎలాంటి చర్చ లేకుండానే పేర్లను ఆమోదించడం జరిగిందని, ఈ పార్కుపై అభ్యంతరం ఎందుకని ప్రశ్నించారు. దీంతో అక్కడ టీడీపీ, జనసేన కార్పొరేటర్ల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాటాల్డఉతూ పార్కుకు పేరు పెట్టేందుకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. అప్పటికప్పుడు అజెండాలో చేర్చారని, దీనిపై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఎతలిపారు. వెంటనే మరో అజెండాలోని మరో అంశం చదువుతుండగా జనసేన పార్టీ కార్పొరేటర్ మునగా రమేష్ మైక్ ఇరగొట్టి వాకౌట్ చేశారు.ఆయనతో పాటు ఇతర జనసేన పార్టీ కార్పొరేటర్లు కూడా బయటకు వెళ్ళిపోయారు. మరో వైపు వైసీపీ కార్పొరేటర్ ఇమ్రాన్ నగరంలో దోమల నివారణ,తాగునీటి సమస్యలపై మాట్లాడుతుండగా టీడీపీ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఒంగోలు నగరంలో దోమల నివారనకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి డివిజన్‌లో ఫాగింగ్ పనులు చేపట్టడంతో పాటు ఆయిల్‌బాల్స్ కూడా వేస్తున్నట్లు తెలిపారు. పోతురాజు కాలువపై కూడా డ్రోన్లతో ఫాగింగ్ చేయడం జరిగిందన్నారు. పారదర్శకంగా అన్ని డివిజన్లలో ఈ కార్యక్రమం జరుగుతుందని, అందువల్ల ఏదైనా అనుమానాలు ఉంటే ఏ డివిజన్‌లో ఏ రోజు కార్యక్రమం ఉండేది స్పష్టంగా ఉందని ఎప్పుడైన చూసుకోవచ్చని తెలిపారు. ఒంగోలు నగరంలో తాగునీటి సమస్య ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. రెండు చెరువుల్లో 65 నుంచి 70 శాతం మేర నీరు నిల్వ ఉందని, రంగరాయుడు చెరువుతో పాటు మిగిలిన రెండు చెరువులను కూడా పూర్తి స్థాయిలో నీటిని నింపే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. అవసరమైన ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నట్లు తెలిపారు. ఒంగోలు నగరంలోని వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన పనులను సమావేశంలో ఆమోదించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమీషనర్ వెంకటేశ్వరరావుతో పాటు పలువురు మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్లు ఉన్నారు.

**జనార్ధన్‌పై అభినందనలు వెల్లువః**

ఒంగోలు నగర అభివృద్ధికి ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్ధన్ చేస్తున్న కృషిని పలువురు కార్పొరేటర్లు అభినందనలు తెలిపారు. సమావేశంలో పలువురు కార్పొరేటర్లు మాట్లాడుతూ గత 20 నెలల కాలంలో ఎన్నడూ లేని విధంగా అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఇంకా తమ హయాంలో కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయని, ఎమ్మెల్యే జనార్ధన్ ఆయా పనులను కూడాచేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పథకాలు అమలు..

**- గుండమాల పంచాయతీని జాతీయస్థాయి అవార్డు ఎంపికకు కృషిచేస్తా: డాక్టర్ జావీద్ అహ్మద్ తేలి**

**కొత్తపట్నం మార్చి 11. ప్రభాతవార్త**




ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పథకాలు అమలు అవుతాయని ప్రతి పథకం ప్రజా సాధికారత కోసమే ప్రభుత్వం చేస్తుందని కేంద్ర బృందం సభ్యులు డాక్టర్ జావీద్ అహ్మద్ తేలి అన్నారు. బుధవారం గుండమాల పంచాయతీ జాతీయ స్థాయికి ఎంపికైందని గ్రామాన్ని సందర్శించడం కోసం కేంద్ర బృందం సభ్యులు రావడం జరిగింది. తొలుత వివిధ శాఖలకు సంబంధించిన స్టాల్స్ ను పరిశీలించారు అనంతరం నిర్వహించిన గ్రామ సభకు ఒంగోలు డిఎల్పిఓ పద్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జావీద్ అహ్మద్ తేలి మాట్లాడుతూ ఉత్తమ పంచాయతీగా జాతీయస్థాయిలో ఎంపికైనందుకు వెరిఫికేషన్ కోసం క్షేత్రస్థాయికి రావడం జరిగిందన్నారు. డేటాను పరిశీలించి ఈ పంచాయతీ కి అర్హత ఉన్నదా లేదా అని పరిశీలించి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని కోరారు. కొందరు ఆయిల్ సబ్సిడీ 40 శాతం రావడంలేదని వలలకు 90 శాతం సబ్సిడీ కావాలని కోరారు. టూరిజంగా గున్నమాలను అభివృద్ధి చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా పంచాయతీలలో సమాచారం కోసం ఆర్టి యాక్ట్ ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల సాధికారత కోసమే అమలు చేస్తాడని అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం అయినప్పుడే ఆ పథకాలు విజయవంతం అవుతాయి అన్నారు. పంచాయతీల్లో కావలసిన పనులకు ప్రజల ఆమోదం ఎంతో అవసరం అన్నారు ప్రజలు అధికారుల కృషివల్లే పంచాయతీలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు తరపున వారికి శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించడం జరిగింది ఒంగోలు జాతి గిత్తను బహుమతిగా ప్రధానం చేశారు. అనంతరం సచివాలయాన్ని తుఫాన్ షెల్టర్ ను రైతు భరోసా కేంద్రాలను పరిశీలించి కేంద్ర బృందం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఎం. వెంకటేశ్వరరావు జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి చిరంజీవి గ్రామ సర్పంచ్ జయరావు పంచాయతీ కార్యదర్శి లావణ్య స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధం.. రొయ్య సతమతం

**- నిలిచిన ఎగుమతులు.. రద్దవుతున్న ఆర్డర్‌లు**

**ఒంగోలు, ప్రభాతవార్త**



పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధం ఏపీలో రొయ్య రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. అమెరికా టారిఫ్‌ల పెంపు నుంచి ఉపశమనం లభించిందనుకున్న సమయంలో ఇరాన్, అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధంతో మరో సారి ఎగుమతులకు గడ్డు పరిస్థితులు వచ్చాయి. ఇప్పటికే రాష్ట్రం నుంచి సముద్ర మార్గంలో గల్ఫ్ దేశాలకు వెళ్లిన కంటైనర్లు వెనక్కి రావడంతో ఎగుమతి దారులు నష్టాలను చవిచూడాల్సి వస్తుంది. ఆయా దేశాల నుంచి ఆర్డర్లు రద్దవుతుండడంతో ఇప్పట్లో పుంజుకునే అవకాశం కనిపించడం లేదని సముచిత వర్గాలు అంటున్నాయి. మరో వైపు 60 రోజుల వ్యవధిలో వంద కౌంట్ రొయ్యపై టన్నుకు 30వేల వరకు ధరలు తగ్గిపోయాయి. చేతికి వచ్చిన పంట అమ్ముకోలేక, దాచుకోలేక రైతులు సతమతమవుతున్నారు. మన రాష్ట్రం నుంచి ఏటా 4.25 లక్షల టన్నుల రొయ్య విదేశాలకు ఎగుమతి అవుతుంది. అందులో 40-45శాతం అమెరికా, మిగతావి చైనా, యూరప్ దేశాలకు వెళ్తాయి. వచ్చే రెండు మూడు నెలల ఆర్డర్లకు అనుగుణంగా రొయ్య ఎగుమతి కంపెనీలు రైతులతో ఒప్పందాలు సైతం చేసుకున్నాయి. ఇంతలో యుద్ధం ఉరిమింది. వచ్చే సీజన్ వరకు తేరుకునే పరిస్థితి కానరావడం లేదని ఎగుమతి దారుల సంఘం ప్రతినిధి ఒకరు చెప్పారు. గత ఏడాది అమెరికా టారిఫ్‌లు పెంచిన నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా గల్ఫ్, ఇతర దేశాల పర్యాటక ప్రాంతాలకు ఎగుమతులు పెరిగాయి. చెన్నై, విశాఖ ఫోర్టుల నుంచి కంటైయినర్లలో సముద్ర మార్గాన రవాణా చేస్తున్నారు. యుద్ధంతో దుబాయి, ఇతర అరబ్ దేశాల్లోని పర్యాటక ప్రదేశాల్లో నష్టం జరిగింది. ఆ ప్రాంతానికి తిరిగి సందర్శకుల సంఖ్య పెరిగితేనే మన రొయ్యకు డిమాండ్ ఉంటుంది. డిసెంబర్ నుంచి జనవరి వరకు వాతావరణ మార్పులతో రొయ్యలో తెల్లమచ్చల వైరస్ వల్ల 50శాతం పంట రైతులు నష్టపోయారు. మిగతాది అమ్ముకునే సమయంలో యుద్ధం వల్ల ఎగుమతుల్లేక ధరలు పడిపోయాయి. ప్రస్తుతం పంటను ఎంతో కొంత ధరకు అమ్మి పరిస్థితులు కుదుటపడే వరకు సాగు విరామం ఇవ్వాలని భావిస్తున్నట్లు సుబ్బారెడ్డి, కోటిరెడ్డి అనే ఆక్వా రైతులు అంటున్నారు.

# శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్

**సంతనూతలపాడు, మార్చి 11, ప్రభాతవార్త**

సంతనూతలపాడులోని మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం నాడు ప్రభుత్వ కనీస మద్దతు ధరపై ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, కమిటీ సెక్రటరీ పి.దానమ్మలు పర్యవేక్షించారు. ఏపీ మార్క్‌ఫెడ్ నాఫెడ్ ఆధ్వర్యంలో మద్దిపాడు వ్యవసాయం మార్కెట్ కమిటీ పర్యవేక్షణలో ఈ శనగల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. జేజీ 11, కాక్ 2, బోల్డ్ తదితర శనగల రకాలను ఈ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కొనుగోలు చేస్తారని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ వెల్లడించారు. కూటమి ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రైతులకు గిట్టుబాటు ధరలు కల్పనకు స్వయంగా ప్రభుత్వమే శనగల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే విజయ్ కుమార్ తెలిపారు. ఇది రైతు ప్రభుత్వం అని రైతుల అభ్యున్నతకు కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే విజయ్ కుమార్ వెల్లడించారు. బయట మార్కెట్ కన్నా ప్రభుత్వ కనీస మద్దతు ధర అధికంగా ఉన్నట్టు ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు. రైతులు దీనిని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. మొదటగా రైతుల నుండి తెచ్చిన శనగలకు ఎమ్మెల్యే విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, స్కెటరీ పి.దానమ్మలు టెంకాయలు కొట్టి కాటా పక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్లు కామేపల్లి శ్రీనివాసరావు, బి.వెంకాయమ్మ, వి.రాజశేఖర్‌రెడ్డి, పఠాన్ పర్వీన్, మిర్యాల వెంకట రమణ, మద్ది వెంకటరావు, ఇ.వెంకట నరసయ్య,లు మండల వ్యవసాయఅధికారిణి పి.పావని, మార్క్‌ఫెడ్ జిల్లా ఇన్‌చార్జి డిఎం కాకర్ల హరికృష్ణ, ఏఈఓ సుబ్బారెడ్డి, బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, సంతనూతలపాడు, చీమకుర్తి మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, గొట్టిపాటి రాఘవరావులు, బాపట్ల పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి తన్నీరు శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు, సంతనూతలపాడు టీడీపీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, మండలాల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు అబ్బూరి శ్రీనివాసరావు, కూనంనేని లోకేష్‌లు, చీమకుర్తి పట్టణ టీడీపీ అధ్యక్షులు ఎం.చలమయ్య సంతనూతలపాడు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట సురేష్‌బాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గొల్లపూడి శ్రీనివాస్‌రావు, సంతనూతలపాడు మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎన్.మాధవిలత, మండల టీఎన్‌టీయుసీ అధ్యక్షులు పావులూరి నారాయణస్వామి చౌదరి, సంతనూతలపాడు సిండికేట్ రైతు సొసైటీ అధ్యక్షులు కూకట్ల విజయమ్మ, త్రిపురాంతక స్వామి దేవస్థానం చైర్మన్ శిఘాకొల్లి ఉమామహేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు సాదినేని శ్రీరామమూర్తి, టీడీపీ నాయకులు కాట్రగడ్డ రమణయ్య, రావిపాటి రాంబాబు, కూకట్ల శరత్‌బాబు, కే.గంగాధర్, వై.రామబ్రహ్మం, ఎం.రాధాకృష్ణమూర్తి, వేల్పుల శ్రీనివాసరావు, బి.రంగనాయకులు, బొడ్డపాటి చంద్రశేఖర్, వెంకట రమణ, నలుమోతు శ్రీనివాసరావు, నువ్వుల మీరయ్య, చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, ఆళ్ల బ్రహ్మయ్య, డి.అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మార్కెట్ కమిటీ అభ్యున్నతిపై చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, కమిటీ డైరక్టర్లు, కమిటీ సెక్రటరీ దానమ్మ, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అనంతరం సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్‌ను మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వరి, ప్రసాద్ దంపతులు ఈ సందర్భంగా సత్కరించారు.





6_6.qxd 3/11/2026 11:48 PM Page 1



## కస్తూరిబా విద్యాలయంలో అంతర్జాల దరఖాస్తులు ప్రారంభం



**బల్లికురవ, మార్చి 11, ప్రభాతవార్త**
స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అంతర్జాల దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రత్యేక అధికారి సరళ కుమారి తెలియజేశారు. ఆరవ తరగతిలో 40, 11వ తరగతిలో ఎంఈసీ విభాగానికి సంబంధించిన 40 సీట్లు, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉన్న ఖాళీల భర్తీ కోసం ఈనెల 12వ తేదీ నుండి వచ్చే నెల ఒకటి వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తుదారుల్లో బడి మానివేసిన పిల్లలకు, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. వివరాల కోసం 911369460, 8639734009 నంబర్లను సంప్రదించాలన్నారు.

## పచ్చిమేత, తాగేందుకు నీరులేక పశువులతో వలస బాట పట్టిన కాపరులు



**యర్రగొండపాలెం, మార్చి 11, ప్రభాతవార్త**
వేసవి ముదిరే కొద్ది కరువు మేఘాలు కమ్ముకొస్తున్నాయి. యర్రగొండపాలెం నియోజకవర్గం లోని ఐదు మండలాలలో పశుగ్రాసం కొరత తీవ్రంగా ఉంది. దాంతో పాటు వెంటాడుతున్న వేసవి తాపంతో పశుగ్రాసం, నీటి కొరతలు పశువులకు జీవన్మరణం సమస్యగా మారింది. యర్రగొండపాలెం మండల ప్రాంతంలో ఈ సమస్య అధికంగా ఉంది. గతంలో కురిసి కురియని వర్షాలు కొన్నాళ్ళు మాత్రమే ఊరటనిచ్చింది. ముఖ్యంగా ఏడాదికేడాది పశుగ్రాసం కొరత తీవ్రమైంది. పచ్చిమేత, తాగేందుకు నీరు లేక వలస బాట పట్టిన ఆవుల మందా కాపరులు వేసవి వస్తుండడంతో నీటి వసతులు ఉన్న ప్రాంతాలకు ఆవులను తీసుకొని మరోమారు వలస వెళ్తున్నారు. ఎండాకాలం రావడంతో తిరిగి ఆవుల మందలను స్వగ్రామాల నుంచి తీసుకెళ్తున్నారు. మార్కాపురం జిల్లా పుల్లలచెరువు, ప్రాంతాలకు చెందిన సుమారు అయిదు వేల ఆవుల మందలను స్వగ్రామాల నుంచి తూర్పు ప్రాంతాల వైపు తరలించుకుని వెళ్తున్నారు. మంగళవారం పుల్లలచెరువు మండలకేంద్రం గుండా యర్రగొండపాలెం రోడ్డులో గుంపులు గుంపులుగా ఆవుల మందలు వలస బాట పట్టాయి. వీటిని ప్రజలు ఆసక్తిగా చూశారు. మరలా వర్షాకాలం నాటికి భాగా వర్షాలు కురిసే పచ్చిమేత అందుబాటులోకి రాగానే తిరిగి స్వగ్రామాలకు తిరిగి వస్తామని కాపరులు తెలిపారు.

## టీడీపీ ప్రమాద భీమా చెల్లింపు



**బల్లికురవ, మార్చి 11, ప్రభాతవార్త**
రహదారి ప్రమాదంలో మరణించిన మండల కేంద్రమైన బల్లికురవ గ్రామానికి చెందిన జొన్నలగడ్డ మేరమ్మకు టీడీపీ కారయకర్తల సంక్షేమ నిధి నుండి రూ.5లక్షలు ప్రమాద భీమా మంజూరైంది. బుధవారం సాయంత్రం ఈ మొత్తాన్ని ఆమె కుటుంబ సభ్యులు జొన్నలగడ్డ బుల్లయ్య, చిన్న ఆదయ్యలకు సహకార సంఘం అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య, సర్పంచ్ పందిరి అంజిబాబులు అందజేశారు. ఈ సంద్భంగా మేరమ్మ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, మంత్రులు నారా లోకేష్, గొట్టిపాటి రవికుమార్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేటి తరం నేతాజీ గురించి తెలుసుకోవాలి



**మార్టూరు, మార్చి 11, ప్రభాతవార్త**
రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో తోటకూరి వెంకట నారాయణ రిటైర్డ్ లెక్చరర్‌చే నేతాజీ సుభాష్ చంద్రబోస్ గురించి అవగాహన కార్యక్రమం మార్టూరు మండలంలోని బొబ్బేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న బాల బాలికలకు వివరించడం జరిగింది. రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు మాట్లాడుతూ ఇలాంటి నేతలు గురించి మనం తెలుసుకోవడం చాలా మంచి కార్యక్రమంగా భావిస్తూ భావితరాలకు వారి స్ఫూర్తిని గుర్తు చేసుకోవడం చాలా మంచిది. తదనంతరం తోటకూర వెంకట నారాయణ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ గురించి విద్యార్థినీ, విద్యార్థులకు ఆయన చేసిన పనులు అప్పట్లో భారతదేశానికి స్వాతంత్రం రావడం కోసం ఆయన పడిన కష్టాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్టూరు రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు చిలకలూరిపేట క్లబ్ మాజీ అధ్యక్షులు తోటకూర వెంకట నారాయణ, కార్యదర్శి రామ సుబ్బారావు, స్కూల్ హెడ్ మాస్టర్ చలపతిరావు, క్లాస్ టీచర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 120 మందికి పైగా చిన్నారులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత



**మార్టూరు, మార్చి 11, ప్రభాతవార్త**
మార్టూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫార్సు మేరకు మార్టూరు గ్రామానికి చెందిన షేక్ ఆశాకు అత్యవసర చికిత్స కొరకు ఎల్‌ఓసీ ద్వారా రూ.66,234 మంజూరు అయ్యాయి. ఈ చెక్కును బాధితులకు టీడీపీ శ్రేణులు అందజేశారు.

# కుందంపల్లి పాఠశాలలో విద్యాంజలి కార్యక్రమం



**పుల్లలచెరువు, మార్చి11, ప్రభాతవార్త**
మండలంలోని కుందంపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యాంజలి కార్యక్రమం ఏర్పాటు చేయడమైంది. ఈ కార్యక్రమానికి ఎంఈఓ-1,2 ఇందిరా ప్రసాద్‌కు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.రమాదేవి విద్యార్థులకు సాంసంగ్ స్మార్ట్ టీవీని బహుకరించారు. విద్యార్థులు పిల్లలకు డిజిటల్ విధానంలో విద్యాబోధన అందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించడం ద్వారా వాళ్ల పోటీ ప్రపంచంలో ముందుంటారని ఆమె తెలిపారు. అంతే కాకుండా ఈ టీవీని ఉపయోగించే విధానం విద్యార్థులకు వివరించారు. పాఠ్యాంశాలు పద్యాలు డిజిటల్ విద్యను నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల కేంద్రాన్ని పరిశీలించిన మార్కాపురం జిల్లా పరిశీలకులు గీతా



**యర్రగొండపాలెం, మార్చి 11, ప్రభాతవార్త**
మార్చి 16 నుంచి జరగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఏర్పాట్లను మార్కాపురం జిల్లా పదవ తరగతి పరీక్షల పరిశీలకురాలు గీత యర్రగొండపాలెం మండల విద్యాశాఖాధికారి ఆంజనేయులతో కలిసి పరిశీలించారు. విద్యార్థులు పరీక్షలు వ్రాయు గదులు, బెంచీలు, నీటి సదుపాయం, టాయిలెట్స్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షలు వ్రాయు విద్యార్థులకు ప్రశాతమైన వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని కోరారు. పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరగాలని పరీక్షలు రాయు విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల విద్యాశాఖాధికారి ఆంజనేయులు పరీక్షల నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను వివరిస్తూ పలు రకాల సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఆంజనేయులు, బ్రిలియంట్ హైస్కూల్‌లో జరుగు 10వ తరగతి పరీక్షల నిర్వహణ అధికారులైన సీఎస్ శ్రీనివాసరావు, డీఓ నాగేశ్వరరావు నాయక్, బ్రిలియంట్ హైస్కూల్ డైరెక్టర్ యాసిన్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే ఇంటూరి వివాహ వేడుకలు





**కందుకూరు మార్చి 11 ప్రభాతవార్త**
కందుకూరు పట్టణంలో బుధవారం స్దానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సౌజన్యదంపతులు 25వ వార్షికోత్సవ వివాహ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు తెదేపా కార్యకర్తలు, నాయకులుతోపాటు బందుమిత్రులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చరవాణిల్లోనూ, ప్రత్యక్షంగానూ వివాహ శుభాకాంక్షలు పరస్పరం తెలుపుకున్నారు.ఎమ్మెల్యే దంపతులు మరోన్నో వేడుకలు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు బుధవారం తెల్లవారుజామున ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారిని దర్శించారు. ఆలయ పూజారులు వేదమంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు చేశారు.స్వామివారి శేష వస్త్రాన్ని అందజేశారు.టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు నేతలు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ మరియు పలువురు ఎమ్మెల్యే ఇంటూరి క్లాస్ మేట్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని అన్న క్యాంటీన్లో భోజనం,అల్పాహారం అందజేశారు.ఈ కార్యక్రమంలో అన్న క్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండలరావు, పార్టీ నేతలు చిలకపాటి మధు,వద్దేళ్ల రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీను, చిలకపాటి మధు,కల్లూరి శైలజ, గద్దం మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ శైవక్షేత్రం ఘటిక సిద్దేశ్వరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జడ్పీహెచ్ఎస్ ప్లస్ కళాశాల విద్యార్థులకు దాతలు మజ్జిగ పంపిణీ



**సీఎస్‌పురం, మార్చి 11, ప్రభాతవార్త**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ కళాశాలలో విద్యార్థులకు వేసవి దృష్ట్యా దాతలు మజ్జిగ పంపిణీని చేయడం కొనియాడదగినదని పాఠశాల ఇన్‌చార్జి నారిశెట్టి వెంకట రామయ్య, ఎస్ఎంసీ చైర్మన్ మూరం మస్తానయ్యలు అన్నారు. మండలంలోని శీలంవారిపల్లి కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని దాత ఆమడసాని బాలకేశవరెడ్డి, పాఠశాల ఇన్‌చార్జి వెంకటరామయ్యలు పాఠశాలలోని 207 మంది విద్యార్థులకు మజ్జిగ పంపిణీని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ నెల 23వ తేదీ వరకు కొనసాగించనున్న మజ్జిగ పంపిణీకి రూ.30 వేలు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. కాగా గత ఏడాది ఎస్ఎంసీ చైర్మన్ మస్తానయ్య నీటి వసతి, మజ్జిగ సౌకర్యం, పాఠశాలలో సిమెంట్ బల్లలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాతను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ మూరం మస్తానయ్య, టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి షేక్ రజబ్ భాష, నీటి సంఘం అధ్యక్షుడు దొనపాటి మోహన్‌రెడ్డి, పాలపర్తి నారాయణరావు, చందలూరు పెద్ద కాశయ్య, కాలువ నరసయ్య, షేక్ ఖలీల్, ముడియాల గోపి, నాయబ్ రసూల్, పాశం సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ ఫ్రిజ్ బహుకరించిన గాయం తిరుపతిరెడ్డి





**హనుమంతునిపాడు, మార్చి11, ప్రభాతవార్త**
విద్యార్థులు చదువుకుంటేనే బంగారు భవిష్యత్తు నిర్మించుకోవచ్చని టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జి గాయం తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని హాజీపురం ఎలిమెంటరీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అదే విధంగా స్వర్ణ గ్రామ వార్డు సిబ్బందికి ఆయన సొంత నిధులతో చల్లని నీరు తాగేందుకు ఫ్రిజ్‌లను బహుకరించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు, స్వర్ణ గ్రామ వార్డు సిబ్బందికి దాహార్తిని తీర్చి స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి తాగునీరు ఫ్రిజ్‌లను అందజేయడం జరిగిందన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం,స్వర్ణ గ్రామ వార్డు సిబ్బంది తిరుపతిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పమిడి రమేష్ తండ్రికి పూలమాల వేసి నివాళులర్పించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్



**దర్శి, మార్చి 11, ప్రభాతవార్త**
పమిడి రమేష్ తండ్రి రాష్ట్ర సర్పంచ్‌ల సంఘంమాజీ అధ్యక్షులు పమిడి వెంకటరావు అనారోగ్యం కారణంగా నిన్న మృతిచెందగా బుధవారం చీమకుర్తి మండలం కంభంపాడు గ్రామంలోని వారి నివాసంలో వెంకట్రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి పమిడి రమేష్‌ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్. వారితో పాటు దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు కాట్రాజు నాగరాజు తదితరులు ఉన్నారు.

## కలిసికట్టుగా ముందుకు వెళ్దాం దర్శిని అభివృద్ధి పథంలో నడిపిద్దాం

### - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఉద్ఘాటన





**దర్శి, మార్చి 11, ప్రభాతవార్త**
దర్శిపట్టణంలోని శ్రీ సువర్చలా సమేత ప్రసన్నాంజనేయస్వామి వారి తిరుణాల 56వ తిరునాళ్ల మహోత్సవంలో తెలుగుదేశం, జనసేన ఏర్పాటు చేసిన ప్రభలపై మంగళవారం రాత్రి ప్రజలను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. ఓడిన గెలిచిన మీ వెంటే ఉంటా దర్శి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా దర్శిని అభివృద్ధి వైపు నడిపిస్తా మీరు చూస్తున్నారు 20 నెలల కూటమి పాలనలో దర్శిలో అభివృద్ధి ఎలా జరుగుతుందో, లబ్దిదారులందరికి ఎలా సంక్షేమ పథకాలు అందుతున్నాయో చూస్తున్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఐక్యంగా ప్రజల కోసం పని చేయాలి. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు చేస్తున్న కృషి మనం ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. మీరు చూస్తున్నారు మీకు ఇచ్చిన మాట ప్రకారం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పని చేస్తూ దర్శి అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూ మీ ఇంటి ఆడబిడ్డ వలె మీకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు వెళ్తున్నానని ఆమె వివరించారు. గత ఏడాది ప్రసన్నాంజనేయస్వామి వారి తిరుణాలచూశాను, ఈ ఏడాది చూస్తున్నాను ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఆనందంగా ఎలాంటి భయం లేకుండా ధైర్యంగా కలిసికట్టుగా ఆనందంతో ఎలాంటి భయం లేకుండా ధైర్యంగా కలిసికట్టుగా ఆనందంతో తిరునాళ్ల జరుపుకోగలుగుతున్నాం. ప్రజా ప్రభుత్వం అవసరం ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం అవసరం ఇదే ఐక్యతతో అభివృద్ధి ప్రభుత్వాన్ని ఆదరిద్దాం, అభిమానిద్దాం, దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్న తెలుగుదేశం ప్రభుత్వాన్ని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో దర్శిలో జెండా ఎగురవేద్దాం అభివృద్ధిని కొనసాగించుకుందాం. మీరు చూస్తున్నారు ఈ 20 నెలల కూటమి పాలనలో దర్శిలో ఎలా అభివృద్ధి పరుగులు తీస్తుందో ప్రజలు అందరూ గమనిస్తున్నారు. ఆనాడు ఐదేళ్లు వైసీపీ వదిలేసిన ప్రాజెక్టులను మళ్ళీ ముందుకు తీసుకు వెళ్తున్నాం. మన ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉంది అభివృద్ధి ప్రభుత్వాన్ని ఆదరిద్దాం దర్శిలో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం జెండా ఎగరవేద్దామని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మున్సిపాలిటీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికష్టాలు నష్టాలు వచ్చినా జగనన్నని ముఖ్యమంత్రిని చేసుకోవాలి

### - దర్శి తిరుణాల వైసీపీ ప్రభలపై ప్రంగిస్తున్న దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి





**దర్శి, మార్చి 11, ప్రభాతవార్త**
దర్శి శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి తిరునాళ్ల సందర్భంగా ఏర్పాటు చేసిన వైసీపీ ప్రభలపై జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలు హాజరై వైసీపీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ప్రభలపై మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాల నుండి బూచేపల్లి కుటుంబం మీద అభిమానంతోటి మమకారం బూచేపల్లి కుటుంబాన్ని ఆదరిస్తున్న దర్శి నియోజకవర్గ ప్రజలందరికి నమస్కారాలు. నా మీద ప్రేమ తోటి, జగనన్న మీద ప్రేమతో మళ్లీ నన్ను అసెంబ్లీకి పంపించిన మీరందరిని ఎప్పటికి మర్చిపోను. కార్యకర్తలందరూ టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్ని అరాచకాలు ఎన్ని కేసులు పెడుతున్నప్పటికి కూడా ఇన్ని ఇబ్బందులు పడుతున్నా కూడా ప్రతి ఒక్కరు గుండెల్లో ధైర్యం నింపుకొని మా వెనుకాల ఉన్నారని, ఎన్ని కష్టాలు నష్టాలు వచ్చినా జగనన్నని ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు. వైసీపీ పార్టీని భుజం మీద వేసుకున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో మహిళా మణులు కోసం మైనార్టీ సోదరులందరూ బీసీ సోదరులందరికి నామినేటెడ్ పోస్టుల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించిన ఏకైక నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని మన నాయకుడు మనందరి నాయకుడు అని మాట తప్పడు మడమ తిప్పడు ఎన్నికల హామీలలో వందకు వందశాతం హామీలు నెరవేర్చిన ముఖ్యమంత్రి మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తప్ప మరెవరు లేరన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం చంద్రబాబు ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయకుండా సూపర్ సిక్స్ ఎప్పుడు ఇస్తారు అంటే తిరుపతి లడ్డు గురించి మాట్లాడతారు. కానీ అభివృద్ధి గురించి మాట్లాడరు అన్నారు. అభివృద్ధి చెందటం అంటే టీడీపీ నాయకులు జేబులు నింపుకోవడం కాదు అభివృద్ధి అంటే జగనన్న చేసిన విధంగా ఇచ్చిన మాటని ప్రతి పేదవాడి గడప దగ్గరికి తీసుకు వచ్చిన నాయకుడు మరెవరూ లేరు. అలాగే ప్రతి రూపాయి పేద వాడిఅకౌంట్లో పడింది. అలా కాకుండా మీ జేబులు నింపుకోవడం అభివృద్ధి కాదయ్యా అని అన్నారు. రైతులకి గిట్టుబాటు ధరలు లేకుండా మోసం చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఇక ఈ ప్రభుత్వం మనకు వద్దు మోసపోయింది చాలు. ఆ దేవుని దీవెనలు మీ అందరి దీవెనలు నా మీద ఆ జగన్‌మోహన్‌రెడ్డి మీద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మీద ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాకనాటి అనసూర్యమ్మకు ఘన నివాళులు



**సింగరాయకొండ, మార్చి 11, ప్రభాతవార్త**
మండలంలోని సోమరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఫకీరుపాలెంలో బుధవారం కీ.శే. పాకనాటి అనసూర్యమ్మ దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దర్శి నియోజకవర్గ పరిశీలకులు, పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు మాదాసి వెంకయ్య, మార్కాపురం నియోజకవర్గ పరిశీలకులు, పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర వైద్య విభాగం మాజీ అధ్యక్షులు డా. బత్తుల అశోక్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా పాకనాటి సుబ్బారెడ్డి తల్లి, ఊళ్ళపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా సేవలందించిన కీ.శే. పాకనాటి అనసూర్యమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎయిడెడ్ ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా విడుదల చేయాలి - ఏపీ టీచర్స్ గిల్ట్

**సింగరాయకొండ, మార్చి 11,ప్రభాతవార్త**
ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులు లేకపోవడం వల్ల ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సీనియారిటీ జాబితా విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ (APTG) జిల్లా అధ్యక్షుడు కే. వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటన లో డిమాండ్ చేశారు.వివిధ పాఠశాలల్లో వారానికి, నెలకు రకరకాలుగా పని చేయించడంతో ఉపాధ్యాయులు రోజువారీ కూలీల మాదిరిగా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. కోర్టుకు వెళ్లిన పాఠశాలల యాజమాన్యాలకు ఉపాధ్యాయులను పంపుతున్నప్పటికీ ఆయా యాజమాన్యాలు వారిని విధుల్లో చేర్చుకోవడం లేదన్నారు.జిల్లాలో జీవో నెం.1 ప్రకారం ఎయిడెడ్ ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాను మండలాల వారీగా విడుదల చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి. రేణుకను కోరారు. జిల్లాలో మొత్తం 165 మంది ఎయిడెడ్ సిబ్బంది ఉన్నారని తెలిపారు. అందులో సెకండ్ గ్రేడ్ టీచర్లు 108 మంది, స్కూల్ అసిస్టెంట్ (గణితం) 8 మంది, సోషల్ 6 మంది, సైన్స్ 4 మంది, తెలుగు పండిట్ 6 మంది, హిందీ పండిట్ 5 మంది, క్రాఫ్ట్/డ్రాయింగ్ 3 మంది,పీఈటీలు 5 మంది,నాన్ టీచింగ్ సిబ్బంది 20 మంది ఉన్నారని వివరించారు.జిల్లాలోని 42 ఎయిడెడ్ పాఠశాలల్లో ఒక్క ఉపాధ్యాయుడితోనే బోధన కొనసాగుతుండగా, కొన్ని పాఠశాలల్లో 40 మందికి పైగా విద్యార్థులు ఉన్నారని తెలిపారు. అలాంటి పాఠశాలలకు రెండో ఉపాధ్యాయుడిని కేటాయించి, యాజమాన్యం సిద్ధంగా ఉన్న పాఠశాలలకు ఉపాధ్యాయులను ఇవ్వాలని సూచించారు. మిగిలిన ఎయిడెడ్ ఉపాధ్యాయులను జీవో నెం.24 ప్రకారం కౌన్సిలింగ్ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో శాశ్వతంగా సర్దుబాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## పది విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా బస్సులు నడపాలి



**ముండ్లమూరు, మార్చి 11, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలంలోని ఏపీ మోడల్ స్కూల్, ముండ్లమూరు నందు 246 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముండ్లమూరు నందు 173 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. కావునా పదవ తరగతి పరీక్షలు జరిగే రోజుల్లో ఈదర, పూరిమెట్ల, ఉమామహేశ్వరపురం, మారెళ్ళ, వేముల గ్రామాల నుండి ముండ్లమూరుకు బస్సులు నడిపి పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్షల సమయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అద్దంకి డిపో మేనేజర్ రామ్మోహన్‌ని ఎంఈఓ-1,2 షేక్ కాలేషావలి, నూనె వెంకట సుబ్బయ్యలు కోరారు.

## తాడేపల్లిలో జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన గాదె మధుసూదన్‌రెడ్డి

**మార్టూరు, మార్చి 11, ప్రభాతవార్త**
బుధవారం నాడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లి కేంద్ర కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన్‌రెడ్డి కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కలకాలం నిలిచి ఉంటుందని 2029 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి 2029 ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా మళ్లీ వస్తారని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగుతారని మధుసూదన్‌రెడ్డి జగన్‌మోహన్‌రెడ్డికి తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై చర్చించడం జరిగింది. కార్యకర్తలకు అండగా ఉంటూ, ప్రజా పక్షాన పోరాడాలని జగన్ దిశానిర్ధేశం చేశారు.

# పోలేరమ్మ గుడిలో హుండీ చోరీ

**ముండ్లమూరు, మార్చి 11, ప్రభాతవార్త**
మండలంలోని బొప్పూడివారిపాలెం గ్రామంలో పోలేరమ్మ దేవస్థానం నందు గుర్తు తెలియని దుండగులు హుండీ చోరీ చేశారు. గ్రామస్తులు వివరాల మేరకు ఆ హుండీలో దాదాపు రూ.50 వేల రూపాయలు నగదు ఉంటుందని తెలియజేశారు. రూ.50వేల రూపాయలు దాక నగదు మాయం అయిందని గ్రామస్తులు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు పోలీసుస్టేషన్‌కి సమాచారం అందజేశారు.

# శివాలయం వీధిలో తల్లులకు అవగాహన



**కందుకూరు మార్చి 11 ప్రభాతవార్త**
మహిళా దినోత్సవాల సందర్భంగా 20 రోజుల క్యాలెండర్ ప్రోగ్రామ్స్‌లో బాగంగా కందుకూరు ప్రాజెక్ట్‌లోని 'బి' సెక్టార్ పరిధిలోని కందుకూరు శివాలయం వీధి అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం అంగన్‌వాడి పిల్లల తల్లులకు పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సూపర్‌వైజర్స్ షేక్ షకీలా, ప్రభావతి,విజయలక్ష్మిలు పాల్గొన్నారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహార పోషక విలువలు మరియు ఉపయోగించుకోవలసిన విధానమును తల్లులకు వివరించారు.ఈ పోషక విలువల పైన తల్లులకు క్విజ్ పోటీలు ర్యాలీ నిర్వహించారు.అలాగే మార్చి 15 వరకు పరిశుభ్రత పక్షోత్సవాలులో భాగంగా హరిజన పాలెం అంగన్వాడీ కేంద్రంలో హ్యాండ్ వాష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభావతి, విజయలక్ష్మిలతోపాటు పలువురు తల్లుల పాల్గొన్నారు.

# పోకూరులో అంగన్వాడి పక్షోత్సవాలు



**కందుకూరు మార్చి 11, ప్రభాతవార్త**
కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెం మండలంలోని పోకూరు అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ పరిశుభ్రత పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ కె. సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్ఎం కొత్తపల్లి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సూపర్వైజర్ మాట్లాడుతూ మార్చి 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు అంగన్వాడీ పరిశుభ్రత పక్షోత్సవాలు జరగనున్నట్టు తెలిపారు.పోషకాహార పరిశుభ్రత పాటించాలన్నారు.గర్భవతులు బాలింతలు చిన్నారులకు సకాలంలో టీకాలు వేయించాలన్నారు. పరిసరాలతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు.రక్తహీనత లేకుండా పోషక విలువగల ఆహారాన్ని తీసుకోవాలన్నారు.ప్లాస్టిక్ వినియోగం నిషేదించాలన్నారు.స్త్రీలు మట్టి పాత్రల్లో వంట చేయడంపై అవగాహన కల్పించారు.శ్రీనివాసులు మాట్లాడుతూ వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ చేతులు కడుక్కునే పద్ధతులపై అవగాహన కలిగి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా గర్భవతులకు పౌష్టికాహారం అందించారు.చిన్నారికి అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది సరస్వతి,అజిత, సుభాన్‌బితోపాటు పలువురుగ్రామస్తులు పాల్గొన్నారు.

## కందులు - శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

### - దళారీ వ్యవస్థ నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం - ఇమ్మడి కాశినాథ్



**మార్కాపురం, మార్చి 11, ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లా తర్లుపాడు మండలంలో ఎపి మార్కెఫెడ్ మరియు నా ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కనీస మద్దతు ధరపై కందులు, శనగల కొనుగోలు కేంద్రాన్ని జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వంతో పోలిస్తే క్వింటాకు రూ.450 మేర మద్దతు ధర పెంచి రైతులకు లాభం చేకూర్చే చర్యలు తీసుకుందని తెలిపారు. దళారి వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రభుత్వం నేరుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందన్నారు. నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం వంటి అంశాలను ప్రామాణికంగా తీసుకుని రైతులు పండించిన పంటకు నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తర్లుపాడు సహకార సంఘం చైర్మన్ వెలుగుక్రాంతికుమార్,జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, విజయరావు నరసింహారావు, ఉడుముల చిన్నపిరెడ్డి,కంచర్ల కాశయ్య,గోపినాథ్ చౌదరి తదితరులు, వ్యవసాయ అధికారులు, సహకార సంఘం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## ట్రాపిక్‌కు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు : ఎస్ఐ శివరామయ్య



**త్రిపురాంతకం, మార్చి 11,ప్రభాతావార్త**
దుకాణాదారులు, చిరు వ్యాపారస్థులు టీ పాయింట్, టిఫిన్ సెంటర్స్ నడిపేవారు, తోపుడ బండ్లు రోడ్డు మీద పెట్టి వ్యాపారం చేసుకొంటూ ట్రాపిక్ అంతరాయం కలిగించేలా తమ వస్తువులు బయట ఉంచితే చర్యలు తప్పవని ఎస్ఐ శివరామయ్య హెచ్చరించారు. త్రిపురాంతకం మండల కేంద్రంలో వైపాలెం సెంటర్ నుండి బస్టాండ్ వరకు ఉన్న దుకాణ దారులకు అవగాహన కల్పించారు. ఎవరైనా ట్రాపిక్ రూల్సుకు వ్యక్తిరేకంగా వాహనాలు ఉంచిన, దుకాణ నిర్వాహకులు తమ వస్తువులు రోడ్డుపై ఉంచితే చర్యలు తప్పవన్నారు. వాహనదారులు వాహనాలను తమకు కేటాయించిన పుట్ పాత్ నిలపాలని అన్నారు. తోపుడు బండ్ల నిర్వాహకులు రోడ్ పక్కన నిలిపి వ్యాపారాలు నిర్వహించాలని అన్నారు. వాహనదారులు హెల్మెట్, బండికి సంబంధించిన అన్ని పత్రాలు సరిగా ఉండేలా చూసుకోవాలని అన్నారు.

## సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి

**- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు**





**మార్కాపురం, మార్చి 11, ప్రభాతవార్త**
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్లు, అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరు, జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మార్కాపురంలోని ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులతో పాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. వ్యవసాయానికి మరింత ప్రోత్సాహం అందించేందుకు ఇండియా స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ వ్యవస్థను తీసుకువస్తున్నట్లు తెలిపారు. అలాగే 2047 స్వర్ణాంధ్ర విజన్ లో భాగంగా 10సూత్రాల అమలు విధానాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఈనెల 13వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం మూడో విడత అమలు చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేస్తుందని సీఎం వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో పి ప్రభాకర్, డీఎంహెచ్ఓ వాణిశ్రీ, జిల్లా ఇన్చార్జి వ్యవసాయ అధికారి బాలాజీ నాయక్, ఐసిడిఎస్ ఇంచార్జి పీడీ పద్మావతి, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, జిల్లా ఇన్చార్జి ఉద్యాన శాఖ అధికారి రమేష్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు ప్రత్యేక వసతులతో సర్వం సిద్ధం

**- మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు - 394 మంది విద్యార్థులు**

**- ఎంఈఓ వి గిరిధర్ శర్మ**



**రాచర్ల, మార్చి11, ప్రభాతవార్త**
ఈనెల 16 నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు పరీక్షా కేంద్రాలలో ప్రత్యేక వసతులతో సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి వి గిరిధర్ శర్మ తెలిపారు. మండలంలోని రాచర్ల, ఆకవీడు మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రాలను బుధవారం సందర్శించి విద్యార్థులకు కేటాయించిన గదులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ గిరిధర శర్మ మాట్లాడుతూ ప్రస్తుతం 394మంది విద్యార్థులకు 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఆకవీడు సెంటర్‌కు 80మంది, రాచర్ల జడ్పీహెచ్ సెంటర్‌కు 155మంది, మోడల్ స్కూల్ సెంటర్‌కు 159మంది విద్యార్థులను కేటాయించామని, వీరు కాకుండా రాచర్ల కేంద్రంలో ఒకేషనల్ కోర్సుకు సంబంధించి మరో 58మంది విద్యార్థులు అదనంగా పరీక్షలు రాస్తారని ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించి విద్యార్థులకు రూముల కేటాయింపు, బల్లల ఏర్పాటు, గదుల్లో లైట్లు, ఫ్యాన్లు, నీళ్లు, టాయిలెట్స్, కాంపౌండ్ వాల్, తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.. అన్ని పరీక్ష కేంద్రాలకు అవసరమైన సిబ్బందిని నియమించి పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు భద్రత కల్పిస్తున్నామన్నారు. రాచర్ల పరీక్షా కేంద్రానికి సిఎస్‌గా ఎన్ జి మంజురేఖ, డిఓగా యేసురాజా నాయక్, మోడల్ స్కూల్ కేంద్రానికి సిఎస్‌గా జె రమాదేవి, డిఓగా ఎల్ నరసింహారావు, ఆకవీడు కేంద్రానికి సిఎస్‌గా ఎస్ శ్రీనివాసులు, డిఓగా జె సుజాతను నియమించినట్లు తెలిపారు.

**పాఠశాలల వారీగా పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు**
మండలంలోని రాచర్ల మోడల్ స్కూల్ నుండి 58మంది, గురుకుల పాఠశాల నుండి 73 మంది, కేజీబీవీ పాఠశాల నుండి 33 మంది, యడవల్లి పాఠశాల నుండి 20 మంది, ఆకవీడు పాఠశాల నుండి 37మంది, అనుమలవీడు పాఠశాల నుండి 31మంది, చోళవీడు పాఠశాల నుండి 27 మంది, జేపీ చెరువు పాఠశాల నుండి 16 మంది, రాచర్ల పాఠశాల నుండి 32 మంది, స్పందన పాఠశాల నుండి 75మంది, విద్యాన్ పాఠశాల నుండి 6మంది, ఒద్దుల వాగుపల్లి పాఠశాల నుండి 7 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు అందరు సహకరించాలని ఆయన కోరారు. ఎంఈఓ వెంట రాచర్ల పరీక్ష కేంద్రం చీఫ్ ఎన్ జి మంజు రేఖ, రాచర్ల జడ్పీహెచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బిఎల్ రామానాయక్ తదితరులు ఉన్నారు.

## గిద్దలూరులో చలివేంద్రం ప్రారంభం





**గిద్దలూరు, మార్చి 11 ,ప్రభాతవార్త**
దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు గిద్దలూరు మండల కేంద్రంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గిద్దలూరు - కొమరోలు బస్టాండ్ - నరవ రోడ్డు సమీపంలోని దివ్య ఫ్లెక్స్ షాప్ వద్ద ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని పారిశ్రామికవేత్త నంది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నంది శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రయాణికులు, వ్యాపారులు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి పరిస్థితుల్లో ఎవరికీ దాహం బాధ లేకుండా ఉండాలనే మంచి సంకల్పంతో దివ్య హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు లోక్కు శరత్ బాబు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, రాజు, సిద్ధయ్య, కిషోర్, సంజీవిని అనాథాశ్రమం నిర్వాహకులు రాజశేఖర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## దేవుని ఆవు అమ్మకంపై గ్రామస్తుల ఆవేదన



**కంభం, మార్చి 11, ప్రభాతవార్త**
మండలంలోని తురిమెళ్ల గ్రామంలో దేవుని ఆవును వేలంపాటవేసి అమ్మడంపై గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆవును కొనుగోలు చేసిన వ్యక్తి ఆవును ఖచ్చితంగా కబేళాకు తరలిస్తాడని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రతినిత్యం ఇంటింటికి తిరిగి పండ్లు, కూరగాయలు, తదితర తృణధాన్యాలు సేవిస్తూ, జీవిస్తున్న పవిత్ర గోమాతను రంజాన్ మాసంలో అమ్మడం వెనుక ఆంతర్యాన్ని అనుమానిస్తూ పలువురు గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు.పవిత్ర గోమాతను కాపాడవలసిన బాధ్యతను అధికారులు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## నేడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం



**గిద్దలూరు, మార్చి 11 ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం నేడు ఘనంగా నిర్వహించనున్నారు. పార్టీ 15వసంతాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కెపి నాగార్జున రెడ్డి పర్యటించి పలు ప్రాంతాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు అర్పించనున్నారు. ఉదయం 9గంటలకు కంభం పట్టణం కందులాపురం సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు అర్పిస్తారు. అనంతరం ఉదయం 9:30 గంటలకు బేస్తవారిపేట బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తారు. తదుపరి ఉదయం 10 గంటలకు గిద్దలూరు పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్‌లోని విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘటిస్తారు. అనంతరం ఉదయం 10:30 గంటలకు గిద్దలూరు పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఎగురవేసే కార్యక్రమం నిర్వహించనున్నారు.

## కార్గో పార్సెల్ సర్వీస్ కోసం వెళ్తున్న వినియోగదారులకు షాక్

**- ద్విచక్ర వాహనాల ప్లగ్లు తీసి వేస్తున్న పార్కింగ్ నిర్వాహకులు**





**గిద్దలూరు, మార్చి 11, ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో కార్గో పార్సెల్ సర్వీస్ వినియోగించుకునేందుకు వస్తున్న ద్విచక్రవాహనదారుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. ద్విచక్ర వాహనాల ప్లగ్గులు పార్కింగ్ నిర్వాహకులు బలవంతంగా పీకేస్తున్నారంటూ వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై స్పందించిన కార్మిక సంఘాల నాయకుడు ఆవులయ్య అసహనం వ్యక్తం చేశారు. పార్సిల్ సర్వీస్ వినియోగించుకునేందుకు వచ్చిన వారి వాహనాల ప్లగ్గు తీసివేయటం వేయడం ఏమిటని అందులో రూ.100 జరిమానా విధించడం మరి విడ్డూరమని అన్నారు. మరి కార్గో పార్సెల్ సర్వీస్ కోసం వచ్చే వారికి వాహనాలు ఎక్కడ పెట్టాలో చెప్పాలన్నారు. కేవలం 5 లేదా పది నిమిషాలు మాత్రమే పార్సెల్ సర్వీస్ కోసం వచ్చే వారి వాహనాలకు మళ్ళీ పార్కింగ్ ఫీజు వసూలు చేయడం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు.

## ఏ1 గ్లోబల్ కళాశాలలో గ్లోబల్ మహోత్సవాలు ప్రారంభం

**- ఇష్టపడి చదివి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలి**

**- విద్యతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా అవసరం**

**- క్రికెట్ పోటీలకు బ్యాట్ పట్టి ప్రారంభం**

**- ఏపియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు**

**మార్కాపురం, మార్చి 11, ప్రభాతవార్త**
ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న గ్లోబల్ మహోత్సవాలు బుధవారం కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల కేరింతల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తున్నారని, వారి ఆశలను వమ్ము చేయకుండా కష్టపడకుండా కాకుండా ఇష్టపడి చదివి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమైందని, 25 సంవత్సరాలలోపు కష్టపడి చదివితే జీవితాంతం సుఖ సంతోషాలతో గడపవచ్చని అన్నారు. ప్రపంచంలో రోజు రోజుకు పోటీ పెరుగుతున్న నేపథ్యంలో విద్యతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు ప్రస్తుతం అన్ని రంగాల్లో రాణిస్తూ తమ ప్రతిభను నిరూపించుకుంటూ సమాజంలో పేరు ప్రతిష్ఠలు సంపాదిస్తున్నారని తెలిపారు. బ్యాడ్మింటన్ క్రీడాకారిణులు సానియా మీర్జా, పీవీ సింధు, దేశంలో తొలి మహిళా ఐపీఎస్ అధికారి కిరణ్ బేడీ వంటి మహిళామణులను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య, మంచి క్రమశిక్షణ, నైతిక విలువలతో ముందుకు సాగుతున్న సంస్థ ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల అని తెలిపారు. గత రెండున్నర దశాబ్దాలుగా కళాశాల విద్యార్థులు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. సభ అనంతరం కళాశాలలో విద్యార్థుల మధ్య నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఐవి సుబ్బారావు బ్యాట్ పట్టి ప్రారంభించారు. విద్యార్థులతో సరదాగా క్రికెట్ ఆడుతూ వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఎన్వి రమణ, ఐజెయు మాజీ సభ్యులు జీఎల్ నరసింహారావు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు మూలఅల్లూరిరెడ్డి, జిల్లాజాయింట్ సెక్రటరీ బంకా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీధర్ నిర్వహించారు.

## ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌పై మండల స్థాయిలో సిబ్బందితో సమీక్ష నిర్వహించిన ఎంపీడీవో సురేష్‌బాబు



**సంతనూతలపాడు, మార్చి 11, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నాడు మండల స్థాయిలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌పై సిబ్బందితో ఎంపీడీవో డి.సురేష్‌బాబు సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ ప్రకారం కూలీలకు అవగాహన కల్పించి పనులు చేయించాలనిఎంపీడీవో సురేష్ బాబు ఈ సందర్భంగా పేర్కొన్నాఉ. భువన యాప్‌లో పెండింగ్ లో ఉన్న పనులను క్లియర్ చేయాలన్నారు. కొత్తగా జాబ్ కార్డ్స్ దరఖాస్తు చేసుకున్న వారికి క్లియర్ చేయాలన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలకు సంబంధించిఇల్లు నిర్మించుకున్న వారికి పెండింగ్ బిల్స్ క్లియర్ చేయాలన్నారు. మార్చి నెల నుండి పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామాల్లో తిరిగి పనులు నిర్వహణపై అవగాహన కల్పించాలన్నారు. పనులు నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో సురేష్‌బాబు ఈ సందర్భంగా సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి, ఈసీ ఈశ్వరి, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల్లో క్రీడా స్ఫూర్తి పెంపు అభినందనీయం



**సింగరాయకొండ, మార్చి 11, ప్రభాతవార్త**
చిన్నారుల్లో క్రీడా స్ఫూర్తి పెంపొందించడం అభినందనీయమని సింగరాయకొండ ఎస్సై బి. మహేంద్ర అన్నారు. స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో బుధవారం స్టార్ కిడ్స్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై బి. మహేంద్ర, పీడీ ఎన్.టి. ప్రసాద్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేంద్ర మాట్లాడుతూ చిన్న వయసు నుంచే పిల్లలను క్రీడలకు అలవాటు చేయడం ద్వారా శారీరిక, మానసిక వికాసం సాధ్యమవుతుందని అన్నారు. పీడీ ప్రసాద్ మాట్లాడుతూ చిన్నారులకు ఆటలు, ఆరోగ్యం అనే నినాదంతో ఆరోగ్యమే మహాభాగ్యం గురించి వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ బి. లక్ష్మణ్ మాట్లాడుతూ చిన్నారులకు చిన్న వయసులోనే క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆర్. శ్రీనివాసరావు, ప్రైమరీ ఇంచార్జ్ అమరవేణి, ప్రీ-ప్రైమరీ ఇంచార్జ్ వనజ, ఏవో మధుబాబు, పీఈటీ వేణు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### వైఎస్ జగన్‌ను కలిసిన లతీఫ్



**తాళ్లూరు, మార్చి11 ,ప్రభాతవార్త**
వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని తూర్పు గంగవరం గ్రామానికి చెందిన పార్టీ నాయకులు సయ్యద్ లతీఫ్, సైదాలు బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

## నేత్రాలయ ఉచిత కంటి వైద్య శిబిరాలు ఎందరికో వెలుగునిచ్చాయి



**పెద్దదోర్నాల, మార్చి 11, ప్రభాతవార్త**
ప్రజలకు మెరుగైన కంటి వైద్యం అందించాలనే ఉద్దేశంతో దోర్నాల శివసదనంలో ఈనెల 3వ తేదీ నుండి 11వ తేదీ వరకు నిర్వహించిన నేత్రాలయ ఉచిత కంటి వైద్య శిబిరాలు ఎందరికో వెలుగును ప్రసాదించాయి. గ్రామీణ ప్రాంతాలలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా నిలిచాయి. 600 మదికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో పోర, శుక్ల ఆపరేషన్లు చెన్నై నుండి వచ్చిన స్పెషలిస్టు వైద్య నిపుణుల బృందంతో అధునాతన పరికరాలు ఉన్న మొబైల్ చికిత్స వాహనంలో 88 మందికి విజయవంతంగా శస్త్ర చికిత్సలు చేసి వెలుగులు నింపారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో కంటి ఆపరేషన్ చేసిన లబ్ధిదారులకు నెల రోజుల పాటు సరిపడే మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఏప్రిల్ 1వ తేదీన కంటి ఆపరేషన్లు చేసుకున్న ప్రతి ఒక్కరిని పరీక్షించి వారికి పవర్ కండ్ల జోళ్ళు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. పెద్ద కంటి సమస్యలు ఉన్న మరో 70 మందిని చెన్నై శంకర నేత్రాలయంకు రావడానికి అపాయింట్‌మెంట్ ఇచ్చినట్టు వారు తెలిపారు. వీరికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చెన్నై ఆసుపత్రిలో చేయడం జరుగుతుందని తెలిపారు. నేత్రాలయ ఐఐటీ మద్రాసు వారి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య సేవలను కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, శోభారెడ్డి, గాయం వెలుగొండారెడ్డి, సుబ్బరత్నమ్మల సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలు ఎక్కువగా ఉన్నప్పటికి ఆర్థిక ఇబ్బందుల వల్ల చాలా మంది చికిత్సలు తీసుకోలేకపోతున్నారు. అలాంటి వారికి ఈ వైద్య శిబిరాలు ఎంతో సహాయపడుతున్నాయి. కంటి వ్యాధులలో కాటరాక్ట్(కంటి పొర) భారతదేశంలో అంధత్వానికి ప్రధాన కారణంగా భావించబడుతుంది. అందుకే గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సలు నిర్వహించడం ద్వారా తిరిగి అనేక మందికి చూపు ఉండవచ్చునని తెలుపుతున్నారు. ఇందుకోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. నేత్రాలయ వైద్య నిపుణుల బృందానికి ఈ ప్రాంత వాసులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది రోజులుగా వైద్య శిబిరానికి సేవలు అందించిన సత్య సేవా సమితి ప్రతినిధులు తంగిరాల రామిరెడ్డి, గజవల్లి శేఖర్, మొగిలి గుప్త, వెన్న వెంకటేశ్వరరెడ్డిలకు గాయం వెలుగొండారెడ్డి ఘనంగా సన్మానించారు.

## కందుకూరు ఏరియా హాస్పిటల్‌లో సకల సౌకర్యాలు

**- జిల్లాస్థాయి అనుమతికి ఎమ్మెల్యే ఇంటూరి కృషి**

**- సద్వినియోగం చేసుకోమంటున్న సూపరింటెండెంటు డా॥ ఇంద్రాణి**










**కందుకూరు మార్చి 11, ప్రభాతవార్త**
కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో అన్ని రకాల వ్యాధులకు అధునాతన వైద్యసౌకర్యం అందుబాటులో ఉంది. 100పడకల సామర్ధ్యంతో కందుకూరు డివిజన్‌లోనే వైద్యపరంగా పబ్లిక్ రంగంలో పెద్దదిక్కుగా ఉంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వ్యాధినిర్ధారణ వైద్య పరికరాలు, వైద్యపరీక్షలు, లాబరేటరీవసతి, ఆపరేషన్ థియేటర్స్ అందుబాటులో ఉన్నాయి. 24గం॥ల పాటు వైద్యసౌకర్యం ఉంది. డైరక్టర్ ఆప్ సెకండరీ హెల్త్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వైద్యశాలలో జనరల్ వ్యాధులు, ఆర్థోపెడిక్, చర్మవ్యాధులు, డెంటల్, గైనిక్, ఆప్తాలమజీ, నెఫ్రాలజీ విభాగాలలో సుశిక్షితులైన సుమారు 20మంది వైద్యులు అందుబాటులో ఉన్నారు. ఇందుకు అవరసమైన మందులు, ఖరీదైన ఇంజక్షన్‌లు అందుబాటులో ఉన్నాయి. హాస్పటల్ నిర్వహణ కార్యకలాపాలు 'ఈ' హాస్పటలైజేషన్ పద్దతిలో నిర్వహిస్తున్నారు. స్దానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైద్యశాల సూపరింటెండెంటు డా॥ పి. ఇంద్రాణి పర్యవేక్షణలో నిత్యం వైద్యసేవలు అందిస్తున్నారు. రోజుకు సుమారు 450 నుంచి 500వరకు రోగులు వైద్యశాలను సంప్రదిస్తున్నారు.

**వైద్యశాల స్దాయి పెంచాలి :**
అయితే కందుకూరు నియోజకవర్గంలో సుమారు 220గ్రామాలు, 3లక్షలకి పైగా జనాబా ఉంది. వైద్యపరంగా వెనుకబడిన ప్రాంతం. ఇంతమంది జనాభాకు జిల్లాస్దాయి వైద్యశాల అవసరం ఎంతో ఉంది. నిత్యం వివిదరకాల కార్పోరేట్ వైద్యం నిమిత్తం ప్రజలు గుంటూరు, ఒంగోలు, విజయవాడ, నెల్లూరు తదితర ప్రాంతాలకు వెళ్తుంటారు. ఈ నేపద్యంలో ఈ వైద్యశాలను జిల్లా వైద్యశాలగా మార్చాల్సిన అవసరం ఉంది. ప్రకాశం జిల్లాలో ప్రస్తుతం జిల్లాస్దాయి వైద్యశాల ఒకటికూడా లేదు. మార్కాపురంలో గల జిల్లావైద్యశాల ఇటీవల జిల్లాల విభజనలో మార్కాపురంకు పరిమితం అయింది. ఈ నేపద్యంలో కందుకూరు వైద్యశాలను జిల్లాస్దాయి వైద్యశాలగా అప్‌గ్రేడ్ చేయాలనిపలువురు విజ్ఞప్తిచేస్తున్నారు. ఇందులో బాగంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సైతం సీఎం చంద్రబాబుకు ఈవిషయం విజ్ఞప్తిచేయడం గమనార్హం. ఈ అవకాశం వస్తే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేకూరనుంది.

**రూ.40 వేల విలువైన ఇంజక్షన్: డా॥రమాప్రియ**
ఈ వైద్యశాలలో అధునాతన వైద్యపరికరాలు, లాబ్, మందులు సుశిక్షితులైన వైద్యనిపుణులు అందుబాటులో ఉన్నారని సివిల్ అసిస్టెంట్ సర్జన్ డా॥రమాప్రియ తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని ఆమె ప్రజలకు సూచించారు. గుండెపోటుకు సంబందించి సత్వర ఉపశమనం నిమిత్తం వినియోగించే సుమారు రూ.40వేల ఖరీదైన ఇంజక్షన్‌లు సైతం అందుబాటులో ఉన్నాయన్నారు. సుదూర ప్రాంతాలకెళ్లి కష్టనష్టాలకు గురికావొద్దని సూచించారు. సాధారణవ్యాధులు, జీర్ణవ్యవస్ద సంబందిత, ఎండోక్రైన్, అంటువ్యాధులుకు సత్వర చికిత్స అందుబాటులో ఉందన్నారు.. అదేవిధంగా రక్తహీనత, ఆస్తమా, డయాబెటిస్, అధికరక్తపోటు, ఆల్జీమర్స్ , ఆక్సి జన్‌లోపం, న్యూమోనియా, క్షయ, థైరాయిడ్, డిసార్డర్స్ అడ్రినల్ గ్రంధి, హెపటైటిస్, యూటీఐస్, ట్రామాకేర్ తదితర వ్యాధులు నివారణ నిమిత్తం వైద్యం అందుబాటులో ఉందని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ప్రజలకు సూచించారు.

**చర్మవాధులకు అధునాతన వైద్యం - డా॥ ప్రసాద్**
సొరియాసిస్, నైకెన్‌ప్లానర్, చర్మక్యాన్సర్, ఆటోపిక్ చర్మశోథ షింగిల్, తలవెంట్రుకల రిప్లేస్‌మెంట్ తదితర తీవ్రచర్మవ్యాధులకు అధునాతన వైద్యసౌకర్యం అందుబాటులో ఉందని చర్మవ్యాధుల వైద్యనిపుణులు డా॥ప్రసాద్ తెలిపారు. చాలా మందికి ఇక్కడ ఈ వైద్యం ఉందన్న విషయం గమనించక సుదూర ప్రాంతాలకెళ్లి అనేక కష్టనష్టాలకు గురవుతున్నారు. వైద్యశాలకు రండని ఆయన చర్మరోగులకు సూచించారు.

**అభివృద్ధికి కృషిచేస్తున్న ఎమ్మెల్యే:సూపరింటెండెంటు**
ఈ వైద్యశాల అభివృద్ధికి స్దానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కృషి ప్రశంసనీయమని సూపరింటెండెంటు డా॥ ఇంద్రాణి అన్నారు. ఇటీవల కాలంలో ఆయన చొరవతో సుమారు రూ. 40లక్షలు విలువైన వైద్యపరికరాలు దాతలు సమకూర్చినట్లు తెలిపారు. అదేవిధంగా లక్షలాది రూపాయలు వెచ్చించి వైద్యశాల భవనాల మరమ్మత్తులు చేయించినట్లు తెలిపారు. సుమారు రూ. 30లక్షలతో ఆయుష్ వైద్యశాల భవన నిర్మాణానికి శంఖుస్దాపన చేసినట్లు తెలిపారు. ప్రధానంగా వైద్యశాల స్దాయిని జిల్లాస్దాయికి పెంచెందుకు ఆయన చేస్తున్న కృషిచాలా గొప్పదన్నారు. దీనితో కనీసం 300-500పడకలస్దాయి రావొచ్చున్నారు. వైద్యపరికరాలు, డాక్టర్లు, డిఐఈఐసీ, టాలియట్ కేర్ యూనిట్‌తోపాటు అనేకరకాల వైద్యయూనిట్లు అందుబాటులోకి వస్తాయని డా॥ ఇంద్రాణి తెలిపారు. తద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని ఆమె వివరించారు.

## నేడే వైసీపీ ఆవిర్భావ వేడుకలు



**కందుకూరు మార్చి 11 ప్రభాతవార్త**
వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ 16వ ఆవిర్భావదినోత్సవ వేడుకలను ఈ నెల 12న కందుకూరు పట్టణ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు వైసీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫి తెలిపారు. మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుర్రామధుసూదన్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకలకు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులుఅధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

### సిండికేట్ రైతు సొసైటీలో శనగల కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్ విజయమ్మ



**సంతనూతలపాడు, మార్చి 11, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని సిండికేట్ రైతు సొసైటీ నందు బుధవారం నాడు ప్రభుత్వ మద్దతు ధరపై ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్‌పర్సన్ కూకట్ల విజయమ్మ ప్రారంభించారు. ఏపీ మార్క్‌ఫెడ్, నాఫెడ్ పర్యవేక్షణలో ఈ శనగల కొనుగోలు కేంద్రాన్ని రైతు సొసైటీ నందు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా కామేపల్లివారిపాలెం, తక్కెళ్ళపాలెం, గుడిపాడు, రుద్రవరం, మైనంపాడు, ఎండ్లూరు గ్రామాల్లో ఈ క్రాప్ చేసుకున్న రైతులకు సంబంధించి శనగలు, కందులను మార్క్‌ఫెడ్ సహకారంతో రైతు సొసైటీలో కొనుగోలు చేయనున్నట్లు సొసైటీ చైర్మన్ విజయమ్మ పేర్కొన్నారు. రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తున్నట్లు దీనిని సద్వినియోగపరుచుకోవాలని చైర్మన్ విజయమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి పి.పావని, రుద్రవరం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కూకట్ల శరత్ బాబు, సొసైటీ డైరక్టర్ పెరుగు రాము, సొసైటీ ఇన్‌చార్జి సీఈఓ పి.లీలా మాధవి, రుద్రవరం నీటి సంఘం ఉపాధ్యక్షులు ఉప్పలపాటి వెంకటేశ్వర్లు, ఏఈఓ సుబ్బారెడ్డి, సొసైటీ సిబ్బంది పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

### గిద్దలూరు ఎక్సైజ్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అధికారులు



**గిద్దలూరు, మార్చి 11, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి గిద్దలూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌ను బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు సంబంధించిన పలు రికార్డులను పరిశీలిస్తూ సమగ్ర తనిఖీ నిర్వహించారు. తదనంతరం స్టేషన్ పరిధిలో ఉన్న మద్యం దుకాణాల లైసెన్సుదారులతో సమావేశమై అమ్మకాలు, ప్రభుత్వ ఆదాయం పెంపు అంశాలపై చర్చించారు. మద్యం విక్రయాలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరగాలని, అక్రమ రవాణా, అనధికారిక విక్రయాలను పూర్తిగా నిరోధించాలని సూచించారు. అలాగే స్థానిక స్టేషన్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేస్తూ నాటుసారా తయారీ, విక్రయాలు, పొరుగు రాష్ట్రాల నుండి అక్రమంగా వచ్చే మద్యం నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయాన్ని గిద్దలూరు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎం జయరావు తెలిపారు.

## అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం




**ఒంగోలు కల్చరల్ మార్చి 11 ,ప్రభర్తవార్త**
అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా కమిటీ ని ఏర్పాటు చేసిన రాష్ట్ర అధ్యక్షులు కోనపరెడ్డి శివ శంకర్ రావు ప్రకటించారు. ప్రకాశం జిల్లా ప్రెసిడెంట్, బంక మనోజ్ వైస్ ప్రెసిడెంట్ గౌరవరపు నాంచారు వైస్ ప్రెసిడెంట్ షేక్ శాలు భాష వైస్ ప్రెసిడెంట్ షేక్ రహీం జనరల్ సెక్రెటరీ కోసూరి గౌతమ్ జనరల్ సెక్రెటరీ, పటాన్ జావిద్ ఖాన్ జనరల్ సెక్రెటరీ, మద్ది బోయిన తరుణ్ జనరల్ సెక్రెటరీ, చింతలపూడి సురేష్ జనరల్ సెక్రెటరీ, స్వర్ణ అశోక్ సెక్రెటరీ, ఇండ్ల కిరణ్ కుమార్ సెక్రెటరీ. కె. వి చెన్నకేశవులుసెక్రెటరీ, ఎండ్లూరి బన్నీ జాయింట్ సెక్రెటరీ, సుజయ్ కార్తీక్ జాయింట్ సెక్రెటరీ. కె. సాయి చాంద్ ఏ ఏ ఫ్యామిలీగా నియమించడం జరిగింది.

## తమ్మనేని కుటుంబ వివాహ వేడుకలో పాల్గొన్న దద్దాల మంజు భార్గవి



**కనిగిరి, మార్చి 11, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలోని కాశినాయన గుడి సమీపంలో జరిగిన తమ్మనేని కుటుంబ వివాహ వేడుక బుధవారం ఘనంగా జరిగింది. తమ్మనేని పెద్దిరెడ్డి - వెంకటలక్ష్మీ దంపతుల కుమార్తె వెంకట బాల సరస్వతి వివాహ మహోత్సవంలో కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి దద్దాల మంజు భార్గవి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి కొత్త దంపతులు సుఖ శాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దద్దాల రాములు, గోపవరపు బొర్రారెడ్డి, ఆవుల తిరుపతిరెడ్డి, (ఏటీఆర్) తమ్మినేని శివరామిరెడ్డి, తమ్మినేని గోవిందర్‌రెడ్డి, టమటం దశరథ, ఆవుల శ్రీనివాసరెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

**- దద్దాల నారాయణ యాదవ్ పిలుపు**



**కనిగిరి, మార్చి 11, ప్రభాతవార్త**
వైఎస్సార్‌సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గురువారం జరగనున్న ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగురవేయాలని సూచించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాలని, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిందని తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెరగని ముద్ర వేసుకున్న నాయకుడని పేర్కొన్నారు. కనిగిఇ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఉదయం 9గంటలకు జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం చెక్‌పోస్టు వద్ద వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం, పూలమాలలతో నివాళులు, ఒంగోలు బస్టాండ్ సమీపంలోని మదీనా హోటల్ వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు.తదుపరి కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు.ఈకార్యక్రమాల్లో పార్టీనాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దద్దాల నారాయణ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

## యానాది కుటుంబాలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

**- తహసీల్దార్‌కు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ వినతి**



**కనిగిరి, మార్చి 11, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణానికి సమీపంలో ఉన్న జగనన్న కాలనీ పరిసర ప్రాంతంలో నివసిస్తున్న షెడ్యూల్డ్ తెగలకు చెందిన యానాది కుటుంబాలకు ఇంటి నివేశ స్థలాలు మంజూరు చేయాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ బుధవారం తహసీల్దార్ జయలక్ష్మీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి పట్టణానికి సుమారు మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న జగనన్న కాలనీ ఉత్తర భాగంలో సుమారు 50 కుటుంబాలకు చెందిన యానాది గిరిజనులు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని తెలిపారు. కొండ ప్రాంతంలో ఇల్లు లేక, ఇంటి స్థలం లేక తీవ్ర ఇబ్బందులతో చాలా దయనీయ పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. జగనన్న కాలనీలో ఇప్పటికే సమారు1250 మందికి ఇంటి నివేశ స్థలాలు మంజూరు చేసినప్పటికి ఇంకా సుమారు 300 స్థలాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆ ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలు అన్నీ నిరుపేదలే కావడంతో ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇంటి స్థలాలు పొందేందుకు అర్హులని చెప్పారు. కావున వెంటనే అర్హులను గుర్తించి జగనన్న కాలనీలో ఖాళీగా ఉన్న ఇంటి స్థలాలను వారికి మంజూరు చేయాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ జయలక్ష్మీని అబ్దుల్ గఫార్ విజ్ఞప్తి చేశారు.

## మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిని కలిసిన వైసీపీ నాయకులు

**- వివాహానికి ఆహ్వానం**



**కనిగిరి, మార్చి 11, ప్రభాతవార్త**
మార్కాపురం పరిశీలకులు,మాజీ వైఎస్సార్‌సీపీ మార్కాపురం ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిని వైసీపీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ యేరువారిపల్లి ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి తన కుమార్తె వివాహానికి హాజరు కావాలని ఆహ్వానిస్తూ వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 20వ తేదీన కనిగిరిలోని పవిత్ర ఫంక్షన్ హాల్‌లో జరిగే వివాహ కార్యక్రమానికి తప్పకుండా విచ్చేయాలని కోరుతూ జంకె వెంకటరెడ్డికి దుశ్శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సిద్దారెడ్డి, శ్రీహరిరెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఏజీపీగా బాధ్యతలు స్వీకరించిన పిచ్చయ్యకు సీపీఐ నాయకులు అభినందనలు




**కనిగిరి, మార్చి 11, ప్రభాతవార్త**
కనిగిరి సివిల్ జడ్జి ఏజీపీగా బాధ్యతలు స్వీకరించిన న్యాయవాది పాశం పిచ్చయ్యని బుధవారం సీపీఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా కనిగిరి మండల సీపీఐ నాయకులు సయ్యద్ యాసిన్, జీపీ రామారావు, పి.మోహన్, గుజ్జుల బాలిరెడ్డి, మీరావలి తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మహిళా సమాఖ్య నాయకురాలు ఎస్‌కే బషీరా కూడా పాల్గొని పాశం పిచ్చయ్యకి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతల్లో ఆయన విజయవంతంగా పని చేయాలని నాయకులు ఆకాంక్షించారు.

# మార్కెట్ కమిటీ పాలక వర్గ సమావేశం

**- అజెండా అంశాలపై చర్చ**



**కనిగిరి, మార్చి 11, ప్రభాతవార్త**
కనిగిరి మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమాదేవి శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఎంసీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, డైరక్టర్లు, ఏఎంసీ సెక్రటరీ, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు. సమావేశంలో అజెండాలో పొందుపరిచిన పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు. మార్కెట్ అభివృద్ధి , రైతులకు అందించే సౌకర్యాలు, పరిపాలన విషయాలు తదితర అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయాలని చైర్మన్ సూచించారు.

## దోర్నాలలో పాన్, కూల్ డ్రింక్ షాపులలో ఎస్సై వెంకట రమణయ్య తనిఖీలు

**పెద్దదోర్నాల, మార్చి 11, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన దోర్నాల పట్టణంలో పాన్ షాపులు, కూల్ డ్రింక్, బీడీ, సిగరెట్ షాపులలో బుధవారం పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. దోర్నాల ఎస్సై ఎస్.వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పక్కన ఉన్న షాపులను ఆయన తనిఖీ చేశారు. దుకాణాలలో నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత గుట్కా, పొగాకు నిషేధిత పదార్థాలు ఏమైనా విక్రయిస్తున్నారనే సమాచారం దోర్నాల పట్టణంలో గుసగుసలు వినిపిస్తుండడంతో అనుమానస్పదంగా ఉన్న పదార్థాలపై విచారణ చేశారు. ప్రభుత్వం నిషేధించిన వాటిని విక్రయించరాదని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. హైస్కూల్ ఉండడం వలన విద్యార్థులకు పొగాకు లాంటి పదార్థాలను విక్రయించవద్దని దుకాణాల వద్ద చట్ట విరుద్ధ కార్యకలాపాలు జరుగుతున్నట్లు పోలీసు దృష్టికి వస్తే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ప్రజల చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి తనిఖీలు తరచూ కొనసాగుతాయని తెలిపారు. పట్టణంలో శాంతి భద్రతలపరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం గస్తీ నిర్వహిస్తారని తెలిపారు.



## విద్యార్థులు కేవలం వినియోగదారులుగా కాకుండా సృష్టికర్తలుగా మారాలి

**- కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. కృష్ణారెడ్డి**





**మార్కాపురం టౌన్, మార్చి 11, ప్రభాతవార్త**
విద్యార్థులు కేవలం వినియోగదారులుగా కాకుండా సృష్టికర్తలుగా మారాలని కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక కృష్ణచైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (కిట్స్) కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో, ఎపిఎస్ఎస్‌డిసి మరియు ఏస్ లైన్ టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో 5 రోజుల పాటు నిర్వహించిన జనరేటివ్ ఎఐ అండ్ ప్రాంప్ట్ ఇంజనీరింగ్ వర్క్‌షాప్ అత్యంత ఉత్సాహంగా ముగిసింది.కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన ప్రిన్సిపాల్ డా.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచమంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) చుట్టూ తిరుగుతోందని, చాట్ జిపిటి వంటి టూల్స్‌ను కేవలం ప్రశ్నలు అడగడానికే కాకుండా, సరైన ప్రాంప్ట్స్ ద్వారా సంక్లిష్టమైన సమస్యలను పరిష్కరించుకోవడానికి ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుని కోడింగ్, కంటెంట్ క్రియేషన్ మరియు డేటా అనాలిసిస్‌లో వేగాన్ని పెంచాలన్నారు.విద్యార్థులు ఎఐ మోడల్స్ నుండి ఖచ్చితమైన సమాచారాన్ని రాబట్టే ప్రాంప్ట్ ఇంజనీరింగ్ మెళకువలను నేర్చుకున్నారన్నారు. శిక్షకురాలు బి. తేజ శ్రీ నేతృత్వంలో విద్యార్థులు స్వయంగా ఎఐ టూల్స్ ఉపయోగించి లైవ్ ప్రాజెక్ట్స్ రూపొందించారు.వైస్ ప్రిన్సిపాల్ మరియు ఈ.సి.ఈ విభాగాధిపతి డా. ఏ.రంగనాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎఐ పరిజ్ఞానం లేని ఇంజనీర్లకు మనుగడ కష్టమని, ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా ఇలాంటి వర్క్‌షాప్‌లు నిర్వహించడం శుభపరిణామమని కొనియాడారు. ఎఐఎంఎల్ విభాగాధిపతి డా.పి. రవికుమార్ మాట్లాడుతూ కోడింగ్ రాయడంలో ఎఐ ఏ విధంగా సహాయపడుతుందో వివరించారు. ఎపిఎస్ఎస్‌డిసి స్పాక్ ఎం. రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఈ నైపుణ్యాలతో గ్లోబల్ మార్కెట్‌లో అద్భుతమైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ఐదు రోజుల శిక్షణలో విద్యార్థులు కేవలం థియరీకే పరిమితం కాకుండా, భవిష్యత్ టెక్నాలజీపై పూర్తి అవగాహన పెంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సత్కరించిన పలువురు బ్రాహ్మణ ప్రముఖులు



**మార్కాపురం టౌన్, మార్చి 11, ప్రభాతవార్త**
ఇటీవల జరిగిన శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య బ్రాహ్మణ పురోహిత అర్చక రిత్విక సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలలో అధ్యక్షులుగా మిత్రులు శ్రీ రెంటచింతల మధుసూదన శర్మ, సంఘ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీపతి అప్పనాచార్యులును బుధవారం పలువురు బ్రాహ్మణ సంఘం ప్రముఖులు దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమర్థవంతంగా పనిచేసే బ్రాహ్మణ సమాజ సేవలో మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. సంఘం అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి ఒంగోలు పార్లమెంటు కన్వీనర్ మేడవరం మల్లికార్జునశర్మ, మాజీ ధర్మకర్త, తెలుగుదేశం పార్టీ నాయకులు బొడిచర్ల అర్జున్‌రావు, శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ధర్మకర్త చక్కిలం నారాయణరావు, మురళితో పాటు పలువురు బ్రాహ్మణ ప్రముఖులు పాల్గొన్నారు.

## అశ్రునయనాల మధ్య హెడ్ కానిస్టేబుల్ వీరరాజు అంతిమయాత్ర

**- వీరరాజు మృతి పట్ల సంతాపం తెలిపిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్**



**చీరాల, మార్చి 11, ప్రభాతవార్త**
బాపట్ల జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ జి.వీరరాజు(56)మృతి పట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వీరరాజు స్వగ్రామమైన వేటపాలెంలో జిల్లా పోలీసు అధికారులు పోలీసు లాంఛనాలతో ఆయనకు అంత్యక్రియలు నిర్వహించారు.చీరాల డీఎస్పీ ఎండీ మొయిన్, ఇతర పోలీసు అధికారులు వీరరాజు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరరాజు మృతి పట్ల జిల్లా ఎస్పీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సమర్థవంతంగా విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని, వారి కుటుంబానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గత కొంత కాలంగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న ఆయన మార్చి 3న సెలవుపై వెళ్లి గుంటూరు రమేష్ హాస్పిటల్‌లో చికిత్స పొంది స్టెంట్ వేయించుకున్నారు. మార్చి 7న డిస్చార్జ్ అయి ఇంటికి వచ్చిన ఆయనకు, తిరిగి 9వ తేదీన గుండె నొప్పి రావడంతో చీరాలలోని గోరంట్ల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తరలించగా, అప్పటికే తుది శ్వాస విడిచినట్లు వైద్యులు నిర్ధారించారు. వీరరాజు స్వగ్రామంలో ఉంచిన ఆయన పార్థివ దేహానికి పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, బంధువులు శ్రేయోభిలాషులు నివాళులర్పిస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.అంత్య క్రియల ఖర్చుల నిమిత్తం డీఎస్పీ లక్ష రూపాయల నగదును వీరరాజు భార్య వెంకట కృష్ణవేణికి అందజేశారు. అనంతరం స్థానిక స్మశాన వాటికలో పోలీసు లాంఛనాలతో వారి ఆచారాల ప్రకారం అంత్య క్రియలు జరిగాయి. ఈ కార్యక్రమంలో చీరాల డీఎస్పీ ఎండీ మొయిన్, ఆర్ఐ షేక్ మౌలుద్దీన్, ఇంకొల్లు సీఐ వైవి రమణయ్య, ఎస్సై జి.సురేష్, వేటపాలెం ఎస్సై పి.జనార్ధన్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గొర్రెల మందపై దూసుకెళ్లిన కారు .. 7 గొర్రెలు మృతి



**బల్లికురవ, మార్చి 11, ప్రభాతవార్త**
అద్దంకి నార్కట్‌పల్లి రహదారిపై మండలంలోని వి.కొప్పెరపాడు వద్ద బుధవారం రాత్రి వేగంగా వస్తున్న కారు గొర్రెల మందపై దూసుకెళ్లడంతో 7 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. గ్రామానికి చెందిన బుర్రి హనుమంత రావు తన గొర్రెల మందను పొలం నుండి గ్రామంలోకి తరలించే క్రమంలో పాత వైన్‌షాపు సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. రహదారి పడమర వైపు నుండి గ్రామంలోకి గొర్రెలు రోడ్డు దాటుతున్న క్రమంలో అద్దంకి నుండి హైదరాబాద్ వైపు వేగంగా వస్తున్న కారు అదుపు తప్పి గొర్రెల మందపై దూసుకెళ్లింది. యజమాని బుర్రి హనుమంతరావు ఒకటిన్నర లక్షలకుపైగా నష్టం జరిగిందని కన్నీటి పర్యంతం అవుతున్నాడు.

## 2027 సస్సెస్ తయారీపై మండల స్థాయిలో సమీక్ష




**సంతనూతలపాడు, మార్చి 11, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నాడు 2027 సన్సెస్ తయారీపై మండల స్థాయిలో అధికారులు, సచివాలయం సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సన్సెస్ ఏన్యుమరేషన్‌లో ఎలాంటి పొరపాటు లేకుండా చేపట్టాలని ఎంపీడీవో డి.సురేష్‌బాబు ఈ సమావేశంలో పేర్కొన్నారు. రెవెన్యూ విలేజ్‌ను బ్లాక్స్‌గా డివైడ్ చేయటం, ఆన్‌లైన్ మ్యాపింగ్ చేయుట తదితర పక్రియను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏఎస్‌ఓ ఏ.శ్రీనివాసులు మాట్లాడుతూ 600 జనాభా గల వారిని 200 కుటుంబాలుగా విభజించాలన్నారు. ప్రతి గ్రామంలో సన్సెస్ యన్యుమరేషన్‌లో భాగంగా బ్లాక్‌లుగా విడగొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో పి.రవికుమార్, పంచాయతీ అభివృద్ధి అధికారులు, వీఆర్వోలు, గ్రామాల సర్వేయర్లు పాల్గొన్నారు.

## ఇళ్ల పన్నుల స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించిన ఎంపీడీవో సురేష్‌బాబు




**సంతనూతలపాడు, మార్చి 11, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం మంగమూరు గ్రామంలో బుధవారం నాడు హౌస్ టాక్స్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్నిఎంపీడీవో డి.సురేష్‌బాబు పరిశీలించారు. గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఇంటి పన్నులను చెల్లించాలని ఎంపీడీవో సురేష్‌బాబు గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమం లో మంగమూరు పంచాయతీ అభివృద్ధి అధికారి ఎన్.ప్రతాప్‌కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు వైసిపి కార్యాలయంలో పార్టీ అవిర్భావ దినోత్సవం

**- పాల్గొననున్న చింతలపూడి**



**అద్దంకి ,మార్చి 11,ప్రభాతవార్త**
పట్టణంలోని వైసిపి కార్యాలయంలో గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అద్దంకి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 10 గంటలకు అద్దంకి వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 10.45 గంటలకు అద్దంకి పట్టణం,20వ వార్డులో దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పించి, అనంతరం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారని, ఆయా కార్యక్రమాలకు నియోజకవర్గ వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని పార్టీ కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు మిన్నెకల్లు, చవిటిపాలెంలో మంత్రి తనయుడు హర్షవర్ధన పర్యటన



**సంతమాగులూరు , మార్చి 11,ప్రభాతవార్త**
రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ గురువారం ఉదయం 9.45 గంటలకు మండలంలోని చవిటిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ, 10.30 గంటలకు మిన్నెకల్లు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమాలలో పాల్గొంటారని ఆయన కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

## కుటుంబ శిష్యత్వపు పరిచర్య గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ల పంపిణీ




**పెద్దదోర్నాల, మార్చి 11, ప్రభాతవార్త**
దోర్నాల సుందరయ్య కాలనీలో పీపీటీ చర్చ్ ఆఫ్ ప్రేయర్ సంఘ కాపరి బి పాల్ స్పర్జన్ ఆధ్వర్యంలో జరిగిన కుటుంబం విష్యత్వపు పర్యచర్య శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసింది. బుధవారం జరిగిన కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన అంబాసిడర్ ఫ్యామిలీ డిజైబుల్షిప్ మినిస్ట్రీస్ ప్రతినిధి డాక్టర్ జార్జి పసపల, క్రైస్ట్ చర్చి సంఘ కాపరి బి అగస్టీన్, దైవ సందేశాన్ని అందించారు. క్రీస్తు సైన్యం మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బి పాల్స్ పర్సన్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

### అట్టహాసంగా ప్రారంభమైన ఆంధ్ర, తెలంగాణ

# రాష్ట్రాల స్థాయి ఎడ్ల బండలాగు పోటీలు

**- పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల**



**కొనకనమిట్ల, మార్చి 11, ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లా కొనకనమిట్ల మండలం గార్లదిన్నె పరిధిలోని వెలుగొండ క్షేత్రంలో వెలుగొండ స్వామి తిరుణాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల స్థాయి ఎడ్ల బండలాగు పోటీలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆరు పండ్ల సైజు ఎడ్ల బండలాగు పోటీలను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నాయకులతో కలిసి ప్రారంభించారు. చెర్నాకోల పట్టి ఎడ్ల జతను అదిలించి ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ ఒంగోలు జాతి ఈ ఎడ్లను సంరక్షించుకోవాలని, ఎన్నో ప్రయాసలకు వోర్చి ఎడ్ల యజమానులు పోషణ చూసుకుంటూ బల ప్రదర్శనలో పాల్గొనడం అభినందనీయమన్నారు. మేకలవారి పల్లె రెడ్ల సంఘం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా జాతి స్థాయిలో ఎడ్ల బండ లాగు పోటీలు నిర్వహించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం, పొదిలి ఏఎంసీ చైర్మన్‌లు మాలపాటి వెంకటరెడ్డి, సయ్యద్ ఇమాంస, టీడీపీ యువ నాయకులు కందుల రోహిత్‌రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్లు మూరబోయిన బాబురావు, ఉడుముల చిన్నపరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి జవాజి భాషాపతి నాయుడు, మండల టీడీపీ మాజీ కన్వీనర్ తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు కంది వెంకటరెడ్డి, ఉడుముల దశరథరామిరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల :**
వెలుగొండ క్షేత్రంలో ఎడ్ల బండ లాగు పోటీలు ప్రారంభించేందుకు వచ్చిన సందర్భంగా వెలుగొండ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందురు కాశిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి, ఆలయ మర్యాదలతో పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేయించారు. అర్చకులు గోత్రనామాలను ఉచ్చరించి పూజలు చేశారు.

# నేడు వెలుగొండ స్వామి(గజోత్సవం) తిరుణాళ్ల







**కొనకనమిట్ల, మార్చి 11, ప్రభాతవార్త**
మండలంలోని వెలుగొండ శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం (గజోత్సవం) తిరుణాల అత్యంత వైభవంగా జరగనుంది. బుధవారం రాత్రి గరుడోత్సవం వైభవంగా జరిగింది. మధ్యాహ్నం ఉత్సవ మూర్తులను వెలుగొండ వీధులలో ఊరేగారు. తిరుణాల(గజోత్సవం) నాడు భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారు. వైసీపీ 1, టీడీపీ 1 చొప్పున విద్యుత్ ప్రభలు ఏర్పాటు సిద్ధం చేశారు. శ్రీకృష్ణ యాదవ అన్న సత్రం, శ్రీకృష్ణదేవరాయ అన్న సత్రంలో పాట కచేరీలు, పలు సత్రాలలో పౌరాణిక నాటకాలు, కోలాటం తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో చెన్నకేశవరెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ కుందురు కాశిరెడ్డిల ఆధ్వర్యంలో క్యూలైన్లు ఏర్పాటు చేశారు. పొదిలి సీఐ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై శ్రీకాంత్ తిరుణాల్లో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా వివిధ సూచనలు చేశారు. 8 మంది ఎస్సైలు, 180 పోలీసు కానిస్టేబుల్, హోంగార్డులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. తిరుణాల సందర్భంగా ట్రాఫిక్ విషయంలో పగడ్బందీగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.భక్తులకు అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. యోగి వేమన రెడ్ల అన్న సత్రం, కాకతీయ కమ్మ, శ్రీకృష్ణ యాదవ, శ్రీకృష్ణదేవరాయ, శాలివాహన గాండ్ల అన్న సత్రాలతో పాటు వివిధ సత్రాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నాగులవరం గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రదర్శించిన నృత్య కోలాటం ఎంతో అలరించింది.

**తిరునాళ్లకు ప్రత్యేక బస్సులు :**
వెలుగొండ స్వామి తిరుణాలకు గురువారం మార్కాపురం, పొదిలి, కనిగిరి డిపో నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడుపుతారు.

## మార్కాపురం ఇన్‌చార్జి అన్నా రాంబాబుకు వివాహ ఆహ్వానం

**- కలిసిన వైసీపీ నాయకులు**



**కనిగిరి, మార్చి 11, ప్రభాతవార్త**
మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి అన్నా రాంబాబుని వైసీపీ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి వివాహ్వానికి ఆహ్వానించారు. మాజీ యేరు వారిపల్లి ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి తన కుమార్తె వివాహం ఈనెల 20వ తేదీన కనిగిరిలోని పవిత్ర ఫంక్షన్ హాల్లో నిర్వహించ నున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని కోరుతూ దుశ్శాలువా కప్పి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు సిద్దారెడ్డి,శ్రీహరిరెడ్డి,ఆవుల కృష్ణారెడ్డి,చైతన్య తదితరులు పాల్గొన్నారు.వివాహ కార్యక్రమం విజయవంతంగా జరగాలని అన్నా రాంబాబు శుభాకాంక్షలు తెలిపారు.

